
www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | గురువారం 01, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 221 | పేజీలు: 08 | వెల: 5/-

## ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ.713 కోట్లు విడుదల

- భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలు



హైదరాబాద్,డిసెంబర్31 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల్లో డిసెంబర్ మాసానికి సంబంధించి రూ.713 కోట్లు విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ సీఎం ఆదేశం మేరకు ఆర్థిక శాఖ అధికారులు డిసెంబర్ మాసానికి సంబంధించిన రూ.713 కోట్ల బిల్లులు బుధవారం విడుదల

మిగతా 2లో..

## కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి

- మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి



హైదరాబాద్,డిసెంబర్31(వార్త వేదిక సూర్య): బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం

మిగతా 2లో..





హైదరాబాద్ బేగంపేటలోని IAS ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకలు. ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. హాజరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీనియర్ IAS అధికారులు, అసోసియేషన్ సభ్యులు.



## కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

- డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు

హైదరాబాద్,డిసెంబర్31(వార్త వేదిక సూర్య): ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రైడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా

మిగతా 2లో..

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు
- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్‌పై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ





హైదరాబాద్,డిసెంబర్31(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి

మిగతా 2లో..




## 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని సంక్రాంతి లోపల అమలు చేయాలి

- లేకపోతే సిరిసిల్లలో 10 వేల మందితో మహా ధర్నా
- సిరిసిల్లలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అల్టిమేటం
- సంక్రాంతి లోపలే ఆసాముల లిస్టును ఫైనల్ చేసి, అర్హులైన నేత కార్మికులకు లెటర్లు కేటాయించాలి
- లేకపోతే పదివేల మందితో మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడతాం

హైదరాబాద్,డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య): సిరిసిల్లశాసనసభ్యుడిగా బీఆర్ఎస్ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. 'వర్కర్ టు ఓనర్' అనే విప్లవాత్మక కార్యక్రమాన్ని సంక్రాంతి లోపలే వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

మిగతా 2లో..




## ప్రళయ్ టెస్ట్ విజయవంతం

చాందీపూర్,డిసెంబర్31(వార్త వేదిక సూర్య): అత్యాధునిక టెక్నాలజీతో డీఆర్‌డీఓ రూపొందించిన రెండు ప్రళయ్ క్షిపణుల టెస్ట్-ఫైర్ విజయవంతమైనట్టు రక్షణ శాఖ బుధవారంనాడు తెలిపింది. ఒడిశా చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ఉదయం 10.30 గంటలకు ఈ మిసైళ్లను ప్రయోగించారు. ఒకే లాంఛర్ నుంచి వరుసగా వీటిని ప్రయోగించినట్టు రక్షణ శాఖ తెలిపింది. రక్షణ శాఖకు చెందిన పరిశోధన, అభివృద్ధి సంస్థ ఈ క్షిపణని అభివృద్ధి చేసింది. ఆపరేషనల్ కండిషన్ల కింద యూజర్ ఎవల్యూషన్ ట్రయిల్స్‌లో భాగంగా ప్రళయ్ క్షిపణులను ప్రయోగించినట్టు డీఆర్‌డీఓ ఓ ప్రకటనలో తెలిపింది. రెండు క్షిపణలు నిర్దేశిత మార్గంలో వెళ్లి లక్ష్యాలను చేరుకున్నట్టు పేర్కొంది.

# నగరంలో తనిఖీలు

### డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న సిపి



హైదరాబాద్,డిసెంబర్31(వార్త వేదిక సూర్య): నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడిక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని, అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే ప్రక్రియను చేపడతామని హెచ్చరించారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా ఈ ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులతో పాటు మహిళలు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని గుర్తు చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబం తాము ఆశించిన ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, ప్రజలందరూ ఆనందంతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.









www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి.ఆర్ టి.యు ముందంజ.

మోత్కూరు, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి ఆర్. టి .యు. ముందంజలో ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి.యు. మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన 2026 క్యాలెండర్ లను స్థానిక పిఆర్టివి నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దామోదర్ రెడ్డి, సుంకరి బిక్షం, మండల పిఆర్. టి.యు నాయకులు దేవినేని అరవిందరాయుడు, ధర్మారపు వెంకటయ్య, గంధం శ్రీనివాసరావు, పురుగుల రాములు, అక్కనపల్లి రాంబాబు, జంపాల రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):
చౌటుప్పల మండలంలోని మందోల్లగూడెం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ క్యాంపెయిన్ జరిగింది ఈ క్యాంపెన్ను మందుల గూడెం నూతన సర్పంచ్ తంగెళ్ల వెంకటేష్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు



బండారు నరసింహ జిల్లా ఉపాధ్యక్షులు కొండే శ్రీశైలం గార్లు మాట్లాడుతూ చేనేత కల్లుగీత సహకార సంఘాలకు ఇస్తున్న పింఛన్ల గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సంఘాలకు కూడా వర్తింపజేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి పెంపకం దానికి 5వేల రూపాయల పింఛన్ అందించాలని కోరారు అదేవిధంగా ప్రతి గ్రామంలో బిల్డింగును నిర్మించి వాళ్ళని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా గొర్రెల మేత కోసం ప్రభుత్వ బంజరాయి పోరంబోకు భూములను కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చురుకంటి శ్రీధర్ రెడ్డి వార్డ్ మెంబర్స్ యాట వెంకటేశం కందగట్ల భవాని రామక ృష? నెట్టు అంజయ్య మాజీ వార్డ్ మెంబర్ కొండే పూజిత స్వామి పాపగల్లు లింగస్వామి తంగెళ్ల లింగస్వామితదితరులు పాల్గొన్నారు

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- సమాచార హక్కు రక్షణ చట్టం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్**



భువనగిరి, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):
సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ 2025 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2026 జనవరి 1 నూతన సంవత్సరం స్వాగతం పలుకుతున్న సందర్భంగా అధికారులకు, పాత్రికేయులకు, పోలీసులకు, వృద్ధులకు, మహిళలకు, యువకులకు , జిల్లా ప్రజలకి, రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి ప్రతికా ముఖంగా తెలియజేస్తున్నాను.

# ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ.713 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)
చేశారు. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల రూ 700 కోట్ల చొప్పున విడుదల చేస్తామని గతంలో ప్రజా ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. జూన్ నెలాఖరులో రూ.183 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఆ తర్వాత ఆగస్టు మాసం నుంచి ప్రతినెల కనీసంగా 700 కోట్ల చొప్పున విడుదల చేస్తూ వస్తోంది. విడుదల చేసిన బిల్లులో ఉద్యోగుల గ్రాట్యూటీ, జిపిఎఫ్, సరెండర్ లీవులు అడ్వాన్స్ లకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి.

# కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి

(మొదటి పేజీ తరువాయి)
తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని.. త్వరలో కేంద్రీకృతం చేయబోతోందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

# కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

(మొదటి పేజీ తరువాయి)
వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హై÷ పబ్‌లు,,÷వ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

# లడ్డూప్రాదాల విక్రయంలో రికార్డు

తిరుమల,డిసెంబర్31(వార్త వేదిక సూర్య): తిరుమలలో ఈ ఏడాది శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు చరిత్రలో నిలిచిపోయే రికార్డును సృష్టించాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2025వ సంవత్సరంలో మొత్తం 13 కోట్ల 52 లక్షల లడ్డూలు విక్రయించి సరికొత్త మైలురాయిని అందుకున్నట్లు టిటిడి తెలిపింది. గత ఏడాది 12 కోట్ల 15 లక్షలు మాత్రమే ఉండగా, ఈ ఏడాది 13 కోట్లు దాటింది. గతేడాది కంటే ఈ ఏడాది సుమారు కోటి 37 లక్షల లడ్డూల విక్రయాలు అదనంగా విక్రయించడం జరిగినట్లు టిటిడి తెలిపింది.

# ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తా..

**జిల్లా నూతన కలెక్టర్ బి .చంద్రశేఖర్**

**నూతన జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.చంద్రశేఖర్**

నల్లగొండ, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):
ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తాను అభివ ృద్ధి,



సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ సందరేగా ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి. చంద్రశేఖర్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిసిసి బ్యాంక్ సీఈవో శంకర్ నాయక్,కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, నల్గొండ తహసీల్దార్ పరుశురాం, ఈ– జిల్లా మేనేజర్ దుర్గా రావు, కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు,జిల్లా కలెక్టర్ సీసీలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి,పలువురు మీడియా ప్రతినిధులు, తదితరులు పూల మొక్కలు,పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

# ఆస్తుల కోసమే కెసిఆర్ కుటుంబంలో పంచాయితీ

**పదేండ్ల కాలంలో పనిచేయకుండా అప్పులు చేశారు**

**ఎటిసి సెంటర్లకు మంత్రి వివేక్ శంకుస్థాపన**

యాదాద్రి,డిసెంబర్31(వార్త వేదిక సూర్య):
ఆస్తుల కోసమే బిఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో ఒక్క పైసా పని చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరులో నిర్మించతలపెట్టిన నూతన ఏటీసీకి ఆయన ఇవాళ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ సర్కార వ్యవస్థను నాశనం చేసిందని, ఇచ్చిన హామీలను కేసీఆర్ మర్చి పోయారని విమర్శించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్న మంత్రి యువతకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక నైపుణ్యం, శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.3,622 కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని



ప్రశంసించారు. ఇందిరమ్మ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ఇప్పుడు మళ్లీ కొనసాగిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరి కీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.యంగ్ ఇండియా స్కూల్స్ పేదలకు వరంగా మారాయని, ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు. విడుదల అవుతాయని యువతకు భరోసా ఇచ్చారు. ఇకపోతే త్వరలో మరిన్నీ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లు ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరులో ఐటీఐకు మంత్రి వివేక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతంలో ఐటీఐ ఏర్పాటు కోసం భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీఐలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించడం కోసం ఏటీసీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు కట్టిస్తోందని.. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామెల్ రూ.3622 కోట్ల నిధులు తెచ్చి తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాడని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల కోసం ఒక్క పైసా కూడా ఖర్చుచేయకుండా వ్యవస్థని నాశనం చేశారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పదేళ్ల రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అక్రమ ఆస్తుల కోసమే కేసీఆర్ కుటుంబ సభ్యులు కొట్లాడుకుంటున్నారని అన్నారు.

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి)
వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఊాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

# హైదరాబాద్ నగరాన్ని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం

**జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్**

హైదరాబాద్,డిసెంబర్31(వార్త వేదిక సూర్య):
పరిశుభ్రతలో హైదరాబాద్ మహానగరాన్ని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా 2026లో పనిచేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. 2025 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకు సాధించిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు పరిధి విస్తరించిన క్రమంలో 300 వార్డుల నుంచి రోజుకు 9 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందన్నారు. చెత్త నిర్వహణకు కొత్త డంపింగ్ యార్డుల కోసం భూసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు పారిశుద్ధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తామని వివరించారు. గ్రేటర్‌లో పారిశుద్ధ్యం సహా వివిధ అభివృద్ధి పనులు, పరిపాలన అంశాలపై సమగ్ర వివరాలు వెల్లడించిన ఆర్వీ కర్ణన్.... వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.3వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. అందులో లక్ష మంది.. కట్టాల్సిన ఆస్తి పన్ను కంటే తక్కువగా చెల్లిస్తున్నట్లు గుర్తించామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే నగర పౌరులు తమ ఆస్తి పన్ను



నేరుగా జీహెచ్ఎంసీ వెబ్ సైట్, యాప్ ద్వారా చెల్లించవచ్చని సూచించారు. నగరంలో రవాణా సదుపాయం మరింత మెరుగుపర్చేందుకు పెండింగ్‌లో ఉన్న ఫ్లైఓవర్లను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని, హెచ్ సీటీ ప్రాజెక్టు కింద చేపట్టిన 32 ప్రాజెక్టులకు త్వరలోనే ప్రారంభిస్తామని ఆర్వీ కర్ణన్ ప్రకటించారు.

# 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని సంక్రాంతి లోపల అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)
ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా ఉద్దేశ పూర్వకంగా తాత్సారం చేస్తూ, పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిందని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర నుంచి మేల్కొని, సంక్రాంతి లోపలే 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని ప్రారంభించాల్సిందే అని స్పష్టం చేశారు.

ఈ పథకం సమర్థవంతంగా అమలవ్వాలంటే, గతంలో రూపొందించిన ప్రణాళికలకు అనుగుణంగా పవర్ లూమ్‌లను సబ్సిడీపై కొనుగోలు చేయడానికి అవసరమైన నిధులను వచ్చే బడ్జెట్‌లో పూర్తిస్థాయిలో కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే సంక్రాంతి లోపలే ఆసాముల లిస్టును ఫైనల్ చేసి, అర్హులైన నేత కార్మికులకు లెటర్లు కేటాయించాలి అని కోరారు.

ఒకవేళ సంక్రాంతి లోపల ఈ ప్రక్రియ పూర్తిచేయకపోతే, సంక్రాంతి అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని నేతన్నలందరినీ, నేత కార్మికులందరినీ సమీకరించి ఆందోళనకు దిగుతామన్నారు. కేసీఆర్ ఈ బృహత్తర కార్యక్రమాన్ని కెసిఆర్ ప్రారంభించారని, ఆ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఇక్కడే మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. దాదాపు 10,000 మంది నేతన్నలతో సిరిసిల్ల పట్టణం మొత్తం కదిలే స్థాయిలో ఈ ఉద్యమం ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను, నేతన్నల జీవితాలను కాపాడేందుకు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన దూరదృష్టి, మానవీయత, రాజకీయ సంకల్పం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. కేసీఆర్ గారు కరీంనగర్ ఎంపీగా ఉన్న 2005లోనే సిరిసిల్ల నేతన్నల దుస్థితిని, వస్త్ర పరిశ్రమలో నెలకొన్న తీవ్ర సంక్షోభాన్ని గుర్తించి స్పందించిన నాయకుడని గుర్తు చేశారు. ఒక్క వారం వ్యవధిలో తొమ్మిది మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఘటనలతో చలించిపోయిన కేసీఆర్ , రాష్ట్ర ప్రభుత్వానికి సోయి రావాలనే ఉద్దేశంతో పార్టీ తరపున 50 లక్షల రూపాయలను సిరిసిల్ల పద్మశాలి సమాజానికి అందజేసి, నేతన్నలను ఆదుకునే ప్రయత్నం చేశారని తెలిపారు.

ఆ రోజే సిరిసిల్లలో కేసీఆర్ "తెలంగాణ వచ్చే వరకు ధైర్యంగా ఉండండి, తెలంగాణ వచ్చిన తర్వాత నేను మిమ్మల్ని ఆదుకుంటాను, కాపాడుకుంటాను" అని ఇచ్చిన మాటను, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్షరాలా నిలబెట్టుకున్నారని బీఆర్ఎస్ స్పష్టం చేసింది. వస్త్ర పరిశ్రమను, ముఖ్యంగా సిరిసిల్ల నేత కార్మికులను కంటికి రెప్పలా కాపాడిన నాయకత్వం కేసీఆర్ దేనని కొనియాడింది.



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 3,400 కోట్ల రూపాయల విలువైన బతుకమ్మ చీరల ఆర్డర్లను అందించి నేతన్నల బతుకులను మార్చడమే కాకుండా, తెలంగాణ ఆడబిడ్డలకు పండుగ కానుకగా చీరలు అందించిన గొప్ప ఆలోచన కూడా కేసీఆర్ దేనని పేర్కొన్నారు. సంవత్సరానికి కోటి మంది మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలు అందించిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.

బతుకమ్మ చీరల పథకం వెనుక ఉన్న లోతైన ఆలోచనను వివరిస్తూ, అప్పటివరకు నేత కార్మికులు నెలకు 8 నుంచి 10 వేల రూపాయలే సంపాదిస్తూ జీవన కష్టాలు పడుతున్నారని, వారి కుటుంబాల్లో మహిళలు బీడీలు చుడుతూ తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందుకే బీడీ కార్మికులకు నెలకు 2,000 రూపాయల పెన్షన్‌ను 4.5 లక్షల మందికి అమలు చేయడమే కాకుండా, నేత కార్మికుల ఆదాయం 15?20 వేల రూపాయలకు పెరగాలనే లక్ష్యంతో బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చారని వివరించారు. ఈ చర్యలతో సిరిసిల్ల దశ తిరిగిందని, నేతన్నలకు స్థిరమైన ఆదాయం లభించిందని పేర్కొన్నారు.

తదుపరి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఉన్న మూడంచెల వ్యవస్థను అధ్యయనం చేయాలని కేసీఆర్ గారు అధికారులను ఆదేశించారని, కార్మికులు ఆసాములు సేట్లు అనే వ్యవస్థలో కార్మికుడు కార్మికుడిగానే మిగిలిపోవాల్సిన పరిస్థితి ఎందుకు ఉండాలని ప్రశ్నిస్తూ, కార్మికుడిని ఆసామిగా మార్చే విప్లవాత్మక ఆలోచనతో 'వర్కర్ టు ఓనర్' కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఇది దేశంలోనే కాక, బహుశా ప్రపంచంలోనే ఎక్కడా లేని వినూత్న పథకమని పేర్కొన్నారు.

బీడీలు చుడుతూ ఆరోగ్యాన్ని కోల్పోతున్న మహిళలకు మంచి వాతావరణంలో ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో సిరిసిల్ల పట్టణం పక్కనే 200 ఎకరాల్లో అపెరల్ పార్కును, దానికి అనుసంధానంగా వర్కర్ టు ఓనర్ కార్యక్రమాన్ని 400 కోట్ల రూపాయలతో కేసీఆర్ గారు ప్రారంభించారని వివరించారు. దాదాపు 50 షెడ్ల నిర్మాణాలు రెండేళ్ల కిందటే పూర్తయ్యాయని, పవర్ లూమ్‌లను సబ్సిడీపై అందించి కార్మికులనే యజమానులుగా మార్చాలనే అద్భుత ఆలోచన దీనిలో ఉందని తెలిపారు.

అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని బీఆర్ఎస్ తీవ్రంగా విమర్శించింది. షెడ్లన్నీ నిరుపయోగంగా మారి, పిచ్చి చెట్లు మొలిచి, కనీస నిర్వహణ కూడా లేకుండా అధ్వాన స్థితిలో ఉన్నాయని, కొన్నిచోట్ల వాటిని వడ్ల నిల్వలకు ఉపయోగించడం కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమని ఆరోపించింది. ఇది 400 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేసే ప్రయత్నమే అని మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ తరపున చేస్తున్న డిమాండ్ ఒక్కటేనని నేతలు స్పష్టం చేశారు. కేసీఆర్ గారి ఆలోచన ప్రకారం నేత కార్మికులు ఆసాములుగా, వర్కర్ ఓనర్లుగా మారాలని, సిరిసిల్ల ఒక తిరుపూర్ మాదిరిగా వేల కోట్ల రూపాయల వస్త్ర ఉత్పత్తి కేంద్రంగా ఎదగాలని బీఆర్ఎస్ ఆకాంక్షగా పేర్కొన్నారు. కేసీఆర్ గారి హయాంలో అపెరల్ పార్కులో గ్రీన్ నీడిల్, టెక్స్‌పోర్ట్ అనే రెండు పరిశ్రమలను తీసుకువచ్చామని, వాటిలో తయారయ్యే ఉత్పత్తులు న్యూయార్క్‌కు ఎగుమతి అవుతున్నాయని, దాదాపు 2,000 మంది మహిళలకు ఉపాధి లభిస్తోందని తెలిపారు.

కనీసం 1,500 మంది నేత కార్మికులను ఆసాములుగా, అపెరల్ పార్కులో 25,000 మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని గుర్తు చేస్తూ, సంక్రాంతి లోపల చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ మరోసారి స్పష్టంగా హెచ్చరించింది.






## వచ్చే బస్సు సమయనికి నడపాలని మరియు మరొక బస్సు ఉదయం, మధ్యాహ్నం నడపాలని వినతి పత్రం

యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలం నాగినేనిపల్లి గ్రామంలోనీ కాలేజ్ స్టూడెంట్స్ మరియు గ్రామ ప్రజల కోసం గ్రామపంచాయతీ పాలకవర్గ ఆధ్వర్యంలో చెంగిచెర్ల డిపో మేనేజర్, సిఐ గ కలిసి రోజు వచ్చే 544 ఫకీర్గుడా బస్సును సమయానికి నడపాలని మరియు ఉదయం కొండమడుగు వరకు వచ్చే బస్సును నాగినేనిపల్లి వరకు ఉదయం 8:30 ఏ ఏం గంటలకు మరియు మధ్యాహ్నం 2:30 పిఎం గంటలకు బస్సులను నడపాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## నట్టల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సంతోష శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమంలో పాల్గొని ప్రారంబించిన తాజ్పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గొర్రెల కాపరులు నట్టల నివారణ



మందును పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అధికారి దుర్గమ్మ మరియు గొర్రెల మేకల పెంపకదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ స్వామి వారి పల్లకి ముందు నృత్యం

యాదాద్రిభువనగిరి/వార్త వేధిక సూర్య:
సాంస్కృతిక విశ్వకళామండలి రాంపల్లి మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ స్వామి వారి పల్లకి ముందు నృత్యం చేసారు. వారు గత ఆరు సంవత్సరాలుగా స్వామివారి సేవలో ఉన్నట్లు తెలియ



జేసారు. ప్రతి స్వాతి నక్షత్రం రోజున కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ నృత్య ప్రదర్శన చేపడుతామని స్వామి వారి కృపతో స్వామి ఆశీస్సులతో చేస్తున్నట్లు సాంస్కృతిక విశ్వకళామండలి కె.రామ్ నర్సయ్య వ్యవస్థాపక అద్యక్షులు కూచిపూడి నృత్య కళాకారుడు రంగస్థక నటులు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

### మోటకొండూరు మండల పశు వైద్యాధికారి పి.శ్రీకాంత్

### ఇక్కుర్తిలో 1550 గొర్రెలకు మేకలకు నటల నివారణ మందులు పంపిణీ

మోటకొండూరు/వార్త వేధిక సూర్య :
మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొవాలని మండల పశు వైద్యాధికారి పి.శ్రీకాంత్ అన్నారు. బుధవారం మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో సర్పంచ్ కందుల స్వామి, ఉపసర్పంచ్ దడిగా నవనీత పరశు



రాములుతో కలిసి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. 1550 గొర్రెలకు మేకలకు నటల నివారణ మందులు త్రాగించడం జరిగింది అని, నివారణ మందులు త్రాగించడం వలన గొర్రెలకు మేకలకు ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బోయిని జాన్సీ, జే పి ఓ ప్రేమలత,గోపాలమిత్ర శికిలం కుమాం స్వామి,వార్డు మెంబర్లు కందుల.రమేష్,చిరబోయిన భద్రమ్మ,చిరబోయిన నర్సింహులు, నమిలె స్వామి, కందుల బిక్షపతి,గవ్వల రవి, కేమోజు బ్రహ్మచారి,గవ్వల శ్రీను, ఓరుగంటి సత్తయ్య,కొమురయ్య,.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర పోరాట శీలి బోడ సుదర్శన్‌కు ఘననివాళి

వలిగొండ, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):
నిరంతరం ప్రజా ఉద్యమాలే ఊపిరిగా విద్యార్థి దశ నుండి పోరాటం నిర్వహించిన బోడ సుదర్శన్ మరణం సిపిఐ పార్టీకి మరియు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కోననీనేని సాంబశివరావు అన్నారు.

బుధవారం రోజున వలిగొండ మండలం వేములకొండ గ్రామంలోని మత్స్యద్రి ఫంక్షన్ హాల్లో బోడ సుదర్శన్ సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మరియు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సుదర్శన్ కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. అనంతరం కూనసీనేని సాంబశివ రావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ పార్టీకి అంకితభావంతో సేవలందించారని, పార్టీ నిర్మాణం, ప్రజాసమస్యల పై పోరాటాలు, కార్మిక?రైతు ఉద్యమాల్లో చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన జీవితం పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. బోడ సుదర్శన్ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని మరియు వారి కుటుంబానికి రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు, బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోద శ్రీరాములు, కురిమిద్ద శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, కళ్లెం కృష్ణ, ఎండీ ఇమ్రాన్, ఉప్పల ముత్యాలు, పల్లె శేఖర్ రెడ్డి, పెరబోయిన మహేందర్, ఏశాల అశోక్ చిగుళ్ల లింగం, చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి జిల్లా కమిటీ సభ్యులు ఎలగందుల అంజయ్య, ఎల్లంకి మహేష్, పోలేపక యాదయ్య, పులిపలుపుల మల్లేశం, బాలగోని సత్యనారాయణ, బొడిగె సుదర్శన్, దుప్పెల్లి సర్పంచ్ ఎండి జావీద్, కట్ల యాదగిరి, సుద్దాల సాయి కుమార్, బోషానబోయిన బొందయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, అడ్వకేట్ ఉయ్యాల హన్మాత్ గౌడ్, బోడ సుదర్శన్ భార్య సునీత కూతుర్లు నీలిమ, నిఖిత కుటుంబ సభ్యులు తండ్రి యాదగిరి, అన్న అంజయ్య, తమ్ముడు విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు రాజ్యాధికార దిశగా ఉద్యమించాలి

### బి.ఆర్.ఎస్.ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు. శ్రీనివాస్ గౌడ్

డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య): రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు బీసీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికార దిశగా ఉద్యమించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ( బి.ఆర్.ఎస్.ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి సబ్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆ సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో 70 శాతం పైగా ఉన్న బీసీలు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన బీసీలు ఇంకా పేదరికం ,ఆకలి,నిరుద్యోగం, నయవంచన, దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను దేశంలో ఉన్న రాజకీయ పార్టీలు జెండాలు మోయించుకుంటూ.... జిందాబాద్ కొట్టించుకుంటున్నారేతప్ప రాజకీయంగా ఎదగనివ్వకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బీసీలకు సభలో 50% రిజర్వేషన్ లేకపోవడం వల్ల విద్యా, వైద్య ఉపాధి రంగాలలో త్రీవ అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు.

దేశవ్యాప్తంగా ఇంకా 27 కులాలు సంచారజాతులుగా జీవిస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో



542 పార్లమెంట్ సభ్యులకు బీసీల జనాభా దామాషా ప్రకారంగా బీసీలు272 స్థానాలు ఉండాల్సిందిగా కేవలం 108 మంది ఉన్నారని ఇంకా 18 రాష్ట్రాలలో ఒక్క బీసీ ఎంపీ లేడని తెలిపారు. ఇప్పటికైనా బీసీలు ఏ పార్టీలో ఉన్న ఐక్యంగా ఉండి రాజ్యాధికార దిశగా ప్రయాణించాలన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ్మ రాష్ట్ర నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, బయ్యని పిచ్చయ్య, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, గుండగోని రామచంద్రుగౌడ్ మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్ మండల నాయకులు సూదగాని పాండు, మర్రి కమల్ నాథ్, కోమటి జనార్ధన్, కోల రాములు, లోడే రాజు నర్సింహ్మ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం. 252ను సవరించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

మోత్కూరు: డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):
ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలలో భాగంగా జీవో నెం. 252 ను సవరించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు అయన మోత్కూరు సిపిఎం మండల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 252 జీవో ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా చాల మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గత నిబంధనల ప్రకారమే అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా జీవో ను సవరించాలని కోరారు.

రాష్ట్రంలో జర్నలిస్టులకు కనీసభద్రత లేదని, విధినిర్వహ ణలో జర్నలిస్టులపై దాడులను అరికట్టడంలో, మరణించిన జర్నలిస్టుల



కుటుంబాలకు పరిహారం ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఆరోగ్యబీమా అమలు కావడంలేదని, హెల్త్ కార్డులపై కార్పొరేట్ ఆసుపత్రులలో నగదు రహిత చికిత్స అందడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మోత్కూరులో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణి చేసినప్పటికి, ఇప్పటి వరకు స్థలాలు వారికి చూపించలేదని ,వెంటనే జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పంపిణి ప్రక్రియను త్వరితగతిన పరిష్కరించేలా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ గారు చొరవ చూపాలని కోరారు.

ఎన్నికల సమయంలో జర్నలిస్టుల సంక్షేమంపై కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చినప్పటికి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని అన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టులకు సంబంధించిన జీవో ను సవరించి, వారిసమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయన వెంట సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి గంగయ్య తదితరులు ఉన్నారు.

# మండల వ్యాప్తంగా పలు సమస్యలపై కార్మిక శాఖ మంత్రికి వినతిపత్రం అందజేసిన సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్

### గురజాల నుంచి చౌళ్లా రామరం వరకు డబ్బుల్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలి

అడ్డగుడూర్ డిసెంబర్ 31(వార్త వేదిక సూర్య):
అడ్డగుడూర్ మండల పరిధిలోని ప్రభుత్వ ఐ టి ఐ, ఏ టి సి నూతన భవనాలకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్మిక శాఖ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ని అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్,విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు దప్పు గోపి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల అనేక సమస్యలతో





సతమతమవుతున్న సందర్భంగా మండలంలో ప్రధానంగా ఉన్నటువంటి రహదారులు పూర్తిగా ధ్వంసం అయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న కనీసం అధికారులు పట్టించుకోకుండా నిమ్మకునేరేతినట్టు వ్యవహరిస్తున్నారు అన్ని అన్నారు అదే విధంగా మోత్కూర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్నో ఏండ్ల కళలాగా మిగిలిపోతుంది అన్ని తప్ప నాయకులు ఎన్నికల్లో చెప్పుకోవడానికి తప్ప హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు అదే విధంగా మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు ఇలా అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెలమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు దప్పు గోపి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మహేశ్వరం పోలీసులు

### 4 నిమిషాలలో నిండు ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ వెంకటేష్, హోంగార్డు నరసింహులు

మహేశ్వరం (వార్త వేదిక సూర్య)
నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి నుండి కోళ్ల పడకల్ వెళ్లే మార్గంలో.. కొత్తపేట గ్రామానికి చెందిన గద్దమీది కుమార్ సూసైడ్ చేసుకుంటున్న అని 100 నెంబర్ కి ఫోన్ చేయడంతో.. అప్రమత్తమైనా మహేశ్వరం పోలీస్ సిబ్బంది పెట్రోల్ మొబైల్ లో 4 నిమిషాలలో ఘటన స్థలానికి చేరుకొని నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది వివరాలలోకెళ్తే.. కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గద్దమీది కుమార్, అత్తగారి ఊరు అయినటువంటి గట్టుపల్లి గ్రామానికి రావడం జరిగింది అత్తగారు ఇంట్లో తిట్టుకోవడంతో మన వేదనకు గురై సూసైడ్ చేసుకోవడానికి వెళ్ళినట్టుగా బాధితుడు తెలియజేశాడు.

బాధితుడిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు సమస్య గురించి వివరించి గొడవ పడకుండా ఉండాలని తెలియజేశారు నిండు ప్రాణానికి కాపాడిన మహేశ్వరం కానిస్టేబుల్ వెంకటేష్, హోంగార్డు నరసింహులను గ్రామస్తులు అభినందించారు.







# శ్రీ లక్ష్మీనర్సింహ్మా ఆటో ట్రాలీ యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక

మోత్కూరు; డిసెంబర్ 31 (వార్త వేదిక సూర్య):
మోత్కూరు మున్సిపాలిటీ ట్రాలీ ఆటో యూనియన్ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ యూనియన్ నూతన అధ్యక్షులు అధ్యక్షులు అన్నెపు శ్రీరాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు అధ్యక్షులుగా అన్నెపు శ్రీరాములు ఉపాధ్యక్షుడు అన్నెపు సత్యనారాయణ, కోశాధికారి ఎం.డి. జాకీర్ కార్యదర్శులుగా రాంపాక పరశురాములు, ఆకుల రవి గౌడ్ లను ఎన్నుకున్నట్టు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# గోపాల్ రెడ్డి పనితీరు అభినందనీయం..

## - ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి



**మోత్కూరు, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘ నలభై ఏళ్లు పైగా ఫిజికల్ డైరెక్టర్ నుంచి స్కూల్ అసిస్టెంట్ గా ఎంపికై ప్రస్తుతం మండల ఎంఈఓ గా , స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదవీరమణ చేస్తున్న తీపి రెడ్డి గోపాల్ రెడ్డి సేవలు అభినందనీయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి పదవీరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1985 లో ఉపాధ్యాయ వృత్తికి ఎన్నికైన గోపాల్ రెడ్డి విద్యార్థులకు ఒకవైపు క్రీడారంగంలో రాణించేందుకు, మరోవైపు చక్కటి విద్యాబోధనను అందించటానికి నిరంతర కృషి చేశారని అయన సేవలను కొనియాడారు. పిఆర్.టి.యు మండల స్థాయి నుంచి రాష్ట్ర సాయి వరకు అంకితభావంతో పి ఆర్ టి యు క్రమశిక్షణ సైనికుడిగా( బలమైన) నాయకుడిగా ఎదిగారన్నారు. పి ఆర్ టి యు విధేయుడు విధేయుడుగా ఉంటూనే ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని కితాబిచ్చారు.. అనంతరం డిఇఓ కందుల సత్యనారాయణ మాట్లాడుతూ గోపాల్ రెడ్డి జిల్లాలో ఎక్కడ పనిచేసిన నీతి నిజాయితీగా నిబద్ధతతో నిరంతరం విద్యార్థులను ఉపాధ్యాయులను పాఠశాలలకు వచ్చేందుకు కృషి చేశారన్నారు. గత రెండేళ్లుగా ఈ పాఠశాలను నిరంతరం దాతల సహకారంతో 25 లక్షల రూపాయలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. 40 ఏళ్లుగా ఉపాధ్యాయుల వృత్తిలో నీతి నిజాయితీగా వ్యవహరించిన ఆయన పనితీరు అభినందనీయమని ప్రశంసించారు. గత ఏడాదిలో పదవ తరగతి ఫలితాలను 100% రాణించారని, ఈ పాఠశాలలో గత ఏడాది కంటే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్యను పెంపుకు శ్రీకారం చుట్టారని...ప్రస్తుతం 550 మంది విద్యార్థులు ఉన్నారంటే ఆయన నిబద్ధత పనితీరుకు అద్దం పడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి స్వాగతోపన్యాసం ఉపాధ్యాయులు తొర్ర ఉప్పల ఉప్పలయ్య పలకగా దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ డబ్బేటి శైలజ, సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, తహాశీల్దార్ పి.జ్యోతి, ఎంపీడీవో బాలాజీ, మోత్కూరు సిఐ వెంకటేశ్వర్లు , ఎక్సైజ్ సీఐ రవిచంద్ర రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత, పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దామోదర్ రెడ్డి సుంకర బిక్షం, క్రమశిక్షణ చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, వివిధ సంఘాల నాయకులు కల్వల ప్రకాష్ రాయుడు, యానాల ముత్యంరెడ్డి, రహమత్ అలీ, బొట్టు కృష్ణ, మాజీ ఎంఈఓలు బద్దం యాదిరెడ్డి, జూలూరు సత్తయ్య, మాజీ మార్కెట్ కమిటీ మెఘారెడ్డి అవిశెట్టి అవిలిమల్లు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయులకు వచ్చే బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి


## ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి డిమాండ్



**మోత్కూరు, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
రిటైర్డ్ ఉపాధ్యాయులకు రావాల్సిన ఇంక్రిమెంట్ సకాలంలో రాకపోవడం వల్ల 39 మంది రిటైర్ ఉపాధ్యాయులు డబ్బులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడి చికిత్స పొందుతూ ఆకాల మరణం పొందాలని ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులందరికి హెల్త్ కార్డులు ఇస్తామని ఏడాది నర క్రిందట రాష్ట్ర ప్రభుత్వ హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేక పోవడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు అనేక హామీలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టి నేడు ప్రభుత్వ స్కీములు ఉపాధ్యాయులకు పెట్టకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా ముగ్గురు డిఈఓ ఉన్నారని మాత్రమే రెగ్యులర్ గా ఉన్నారని, మిగతా 30 మంది డీఈవోలుగా జెడి, అదనపు కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పజెప్పిందని, తద్వారా ఉపాధ్యాయుల సమస్యలు సకాలంలో నోచుకోవడం లేదన్నారు అదేవిధంగా రాష్ట్రంలో 600 మండలాల ఎంఈఓ ల పోస్టులకు రెండు,మూడు చోట్లనే రెగ్యులర్ పోస్టులు ఉన్నాయని, మిగతా పోస్టులన్నీ ప్రధానోపాధ్యాయులకు అదనపు బాధ్యతలు అప్పజెప్పడం వల్ల వారికి ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు ఎక్కువగా స్వీ కరించకపోవడం వల్ల విద్యార్థులు కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ పర్యవేక్షణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రమోషన్ల ద్వారా డీఈవో, ఎంఈఓలను తక్షణమే నియమించాలని శ్రీ పాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎగ్ ధర పెరగడంతో వారానికి ఒకసారి మాత్రమే విద్యార్థులకు అవకాశం ఉండటంవల్ల ఇది ఆమోగ్య కూడాకాదన్నారు. శారీరకంగా ధ్రుడ పయంగా ఉన్నప్పుడే నాణ్యమైన బోధన విద్య కు అనుసరించడానికి వీలుంటుందన్నారు. సర్వశిక్ష అభినయ్ ఉద్యోగులకు మినిమం స్కేల్ వర్తింపచేయాలని కోరారు. ఈ సమావేశంలో పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దామోదర్ రెడ్డి, సుంకరి బిక్షం, రాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, స్థానిక పిఆర్ టి.యు నాయ కులు ధర్మారపు వెంకటయ్య, సూదగాని యాదగిరి, గణేష్, బీసీ సంఘం జిల్లా నాయకుడు కలిమెల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**మోత్కూరు, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీకి సంబంధించి అన్ని వార్డులలో పోలింగ్ స్టేషన్ల వారిగా ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్ ను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో 12 వార్డుల లోని, 25 పోలింగ్ కేంద్రాల వారిగా తయారు చేస్తున్న ఓటర్ల జాబితాను అడిషనల్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఓటర్ల నమోదులో అవకతవకలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్ స్టేషన్ లో సమాచారాన్ని పునర్వ్యవస్థీకరించి పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల రోల్స్ లో డేటాను చేర్చాలని సూచించారు. జనవరి 1న పేర్లు, చిరునామాల పై అభ్యంతరాలను స్వీకరించి అనంతరం నోటీసు బోర్డులపై పోలింగ్ స్టేషన్ల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఆదేశించారు. జనవరి 5న మున్సిపాలిటీ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. 6న జిల్లా స్థాయిలో ఎన్నికల అధికారుల సమీక్ష అనంతరం జనవరి 10న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మారగోని శ్రీనివాస్ గౌడ్

**వలిగొండ, డిసెంబర్ 31(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వలిగొండ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా మారగోని శ్రీనివాస్ గౌడ్ (ప్రజా అక్షరం) ,ఉపాధ్యక్షులుగా కూచిమళ్ళ నాగేష్ (నిజం చెపుతా),గౌరవ సలహాదారులుగా బల్గూరి వెంకటరెడ్డి (క్రైమ్ మిర్రర్),ప్రధాన కార్యదర్శిగా రెబ్బ కుమార్ స్వామి (సాక్షి డిజిటల్),కార్యదర్శిగా నీలం నరేందర్ (కలం నిఘా),కోశాధికారిగా కందుల నరసింహ (పోలీసు నరసింహ) (తొలి వార్త),మీడియా కన్వీనర్గా మార్క భగవంత్ గౌడ్ (ఆదాబ్ హైదరాబాద్), మీడియా కో-కన్వీనర్గా దేశ బోయిన కృష్ణస్వామి (ప్రజా ప్రతిభ)లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. వలిగొండ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా బొడిగె సుదర్శన్ (ప్రజా పక్షం),వీసం రాజు (చంద్ర న్యూస్),సంగిశెట్టి విజయ్ కుమార్ (వార్తా వేదిక సూర్య),దంతూరి లక్ష్మయ్య (తెలంగాణ గళం),దంతూరి నరేష్ కూమార్ (ఉదయ అక్షరం) లను ఎన్నుకున్నారు.

# మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీకి వినతి

**మోత్కూరు, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు వచ్చిన ఎమ్మెల్సీ పింగిళి శ్రీ పాల్ రెడ్డి కి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ రెవెన్యూ డివిజన్ లేకపోవడం వల్ల జిల్లా కేంద్రమైన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో తాలూకా కేంద్రంగా మోత్కూరు గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీ మారిన అభివృద్ధిలో ఆమడ దూరంగా ఉందన్నారు. ఇక్కడ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లయితే మోత్కూరు తో పాటు గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం) మోటకొండూర్




మండలాల ప్రజలకు మంచి సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి దృష్టి ఇసుక తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దిష్టి తీసుకపోతానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత కే.నర్సయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రాందాస్ తండా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ చిట్టి శ్రీనివాస్ నాయక్

**నాంపల్లి, డిసెంబర్ 31(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం రాందాస్ తండా గ్రామ ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ చిట్టి శ్రీనివాస్ నాయక్ గారు నూతన సంవత్సర (2026) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సరం గ్రామంలోని ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, అందరి సహకారంతో రాందాస్ తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని ఆయన పిలుపునిచ్చారు.








# రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం

**కోరుట్ల, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద మక్కన్ ఠాగూర్ సింగ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన స్వర్ణకార వ్యాపార యువజన సంఘ సభ్యులు హైదరాబాద్ అసెంబ్లీ సమావేశనీ లో మక్కన్ సింగ్ ఠాగూర్ స్వర్ణకార ఆవుసుల కంసాలి వృత్తి వారి ఆవేదన గురించి ఎంతో కష్టపడి చిన్న చిన్న బంగారు ఆభరణాలు తయారు చేయడంతో వారు వృత్తి సమయంలో కళ్ళు దగ్గరగా చేసి చూడడం పని వల్ల ఎన్నో నష్టాలు ఎదుర్కొంటున్న స్వర్ణకార సభ్యులను రాష్ట్ర ప్రభుత్వనీ 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని కోరడం జరిగింది

ఇట్టి కార్యక్రమం లో స్వర్ణకార సంఘ అద్యక్షులు ఇందూరి ప్రసాద్, ప్రదాన కార్యదర్శి శ్రీరాముల ప్రశాంత్, జిల్లా ప్రతినిధి కనపర్తి సత్యనారాయణ, రాష్ట్ర స్వర్ణకార కార్యదర్శి పబ్బోజి లక్ష్మినారాయణ, మండలోజు రవిందర్, వ్యాపార అద్యక్షులు బేజ్జారపు పెద్దోళ్ళ శ్ర?నివాస్ , కార్యదర్శి తొగిటి రమేష్ యువజన అద్యక్షులు దురిశెట్టి కరునాకర్ సదానంద చారి, గిన్నెల శ్రీకాంత్ శ్ర?రాముల శ్ర?నివాస్,దురిశెట్టి నాగరాజు, ఎంసాయికృష్ణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పనకబండలో అయ్యప్ప పడిపూజ...


**మోత్కూరు, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని పనక బండ గ్రామంలో ఓర్సు నవీన్ కన్నేస్వామి ఇంట్లో బుధవారం నాడు అయ్యప్ప పడి పూజ ప్రదీప్ గురుస్వామి ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో పనకబండ మాజీ సర్పంచ్ గురుస్వామి సూధగాని పాండు అయ్యప్ప స్వాములు రాధారపు మల్లేశం,నల్లపోగుల నరేష్ ,స్వామి. లోతుకుంట శివ స్వామి., రాజుస్వామి. దుర్గ ప్రసాద్ స్వామి., దయాకర్ స్వామి. తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం

**మోత్కూరు, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప భక్తులకు కోక బి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ చైర్మన్ కోక రేణుకబిబి బిక్షం మాట్లాడుతూ



అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులకు అన్నదానం చేసిన కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కు అయ్యప్ప భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోక బి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు కోక పవన్ కళ్యాణ్, గణేష్ గురు స్వాములు, రామలింగం ,నర్సయ్య, సతీష్, శేఖర్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# డోన్ బోస్కో హై స్కూల్లో న్యూ ఇయర్ వేడుకలు

**రామన్నపేట, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలోని డాన్ బోస్కో హై స్కూల్లో బుధవారం ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు కరస్పాండెంట్ పీజీవి చిట్టిబాబు




ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థులు నృత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఏడి పి జనార్ధన్ రావు, స్కూల్ టీచర్స్ అనిల్ కుమార్, నవీన్ కుమార్, సయ్యద్ ఖదీర్ ,హీన, విజయలక్ష్మి, హిరన్మయి, మత్స్యగిరి, సుజాత, శ్రీకాంత్ ,జోజప్ప, సునీత, వెంకట్ కాంబ్లే, మహాలక్ష్మి, సుమ ,జువేరియా, మాధవి, విజయ్ కుమార్, శ్రీలత, అశ్విని ,రేష్మ , వెంకన్న, లింగస్వామి, శ్రీరామ్, నర్సయ్య, లక్ష్మి, సబిత, అండాలు,విద్యార్థులు పాల్గొన్నారు.






## నూతన సర్పంచులకు ప్రభుత్వ విప్ ఐలయ్య నూతన సంవత్సర గ్రీటింగ్స్ అందజేత

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 31 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం అన్ని గ్రామాల నూతన సర్పంచులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ ఐలయ్య నూతన సంవత్సర గ్రీటింగ్స్ అందజేస్తూ నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ స్వీట్ బాక్స్ తో పాటు వారిని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని లెటర్ లను అందజేశారు. పల్లెర్ల గ్రామ నూతన సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ లకు ఎమ్మెల్యే పక్షాన వారి వ్యక్తిగత సహాయకులు బలరాం పల్లెర్ల గ్రామానికి విచ్చేసి గ్రీటింగ్స్, స్వీట్ బాక్స్ ప్రశంస లెటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్త,బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బత్తిని ఉప్పలయ్య,నాయకులు వస్తువులు ఎల్లయ్య, సంఘపాక రాజు , తండ గోపీనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్, మరియు డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, డిసెంబర్ 31 (వార్త వేదిక సూర్య):**
కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మారేడ్ పల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డివిజన్ లోని పలు సమస్యలపై జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు డివిజన్ పునర్విభజనలో బాగంగా ఆఫీసరాలను




బదిలీలు చేయడం ద్వారా డివిజన్ లోని పెండింగ్ పనులు ఆగిపోతున్నాయని వివరించారు అధికారుల బదిలీలపై పునరాలోచన చేయాలని కోరారు .

అనంతరం....కొత్తగా ఏర్పాటైన తార్నాక సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు డివిజన్ లో పెండింగ్ పనుల గురించి వివరించి పనుల పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- సయ్యద్ రూహి

**సికింద్రాబాద్, డిసెంబర్ 31 (వార్త వేదిక సూర్య):**



తెలంగాణ రాష్ట్ర మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర మహిళ సంయుక్త కార్యదర్శి ఎంపిపిఎస్ ఆర్ కె పురం ఎస్జీటీ సయ్యద్ రూహి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ నూతన సంవత్సరం మీకు ఆనందం, విజయం తీసుకురావాలిని అనుకున్న ప్రతి పనిలోనూ విజయం సాధించి కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మీ జీవితం నిండి సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.

## స్వామివారిని దర్శించుకున్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 31 (వార్త వేదిక సూర్య):** లంగర్ హౌస్ బాపు ఘాట్ రామ్ మందిరంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్



ఉషారాణి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఆధ్యాత్మికంగా అత్యంత పుణ్యప్రదమని భక్తులు విశ్వసిస్తారని తెలిపారు.

ఆలయంలో భక్తుల రద్దీ నెలకొనగా, ఆలయ కమిటీ సభ్యులు దర్శన ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించారు.





# వ్యవసాయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి 500 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలి

### ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

### రాష్ట్ర మంత్రులను కలిసిన వ్యవసాయ వర్సిటీ బోధన, బోధనేతర ఉద్యోగ సంఘాల నేతలు

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 31 (వార్త వేదిక సూర్య):**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం బోధన, బోధనేతర ఉద్యోగ సంఘాల నేతలు బుధ వారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును, అలాగే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి పలు అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సమగ్ర అభివృద్ధి కోసం 500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించాల్సిం దిగా వ్యవసాయ శాఖ మంత్రిని ఉద్యోగ సంఘాల నేతలు కోరారు. నూతన వ్యవసాయ కళాశాల భవనాల నిర్మాణం, భవనాల నిర్వహణ, విద్యార్థుల కోసం సరిపడా వసతి గృహాల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించారు. ప్రస్తుతం వసతి గృహాల కొరత కారణంగా విద్యార్థులను గెస్ట్ హౌస్‌లలో ఉంచాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వ్యవసాయ పనిముట్ల పరిశోధన కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయాలని, విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధన కేంద్రాల ఆధునీకరణకు నిధులు కేటాయించాలని కోరారు. నూతన ప్రయోగశాలల ఏర్పాటు, కృత్రిమ మేధ (ఎ ఐ) ల్యాబ్‌లో పరికరాలు మరియు మౌలిక వసతుల కల్పనకు అభివృద్ధి నిధులు అవసరమని విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ క్యాంపస్‌లో నాన్ టీచింగ్ ఉద్యోగుల కోసం క్వార్టర్స్ నిర్మించాలని కూడా మంత్రికి వినతిపత్రం సమర్పించారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ, సరిపడా నిధులు లేక అభివృద్ధి కుంటుపడుతోందని ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాన్ని ముఖ్యమంత్రితో చర్చించి అవసరమైన నిధులు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. అదే విధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ అంశంపై జనవరి 5వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని మంత్రి హామీ ఇచ్చారని ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. విశ్వవిద్యాలయ ఉద్యోగులందరికీ ఆరోగ్య కార్డులు అందేలా చర్యలు తీసుకుంటానని మంత్రి భరోసా ఇచ్చినట్లు వారు వెల్లడించారు. మంత్రులను కలిసిన వారిలో టాసా ప్రతినిధులు డాక్టర్ కమలాకర్, డాక్టర్ రమేష్, అలాగే నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘాల నేతలు ఎస్. జయరాం, పరమేష్, సులోచన, రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## సీఐ సత్యనారాయణను సత్కరించిన బీఆర్ఎస్ డివిజన్ యువజన అధ్యక్షులు అకేం రాఘవేందర్ యాదవ్

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 31 (వార్త వేదిక సూర్య):**
మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్ (సీఐ) సత్యనారాయణ గారిని బుధవారం భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేషన్ కార్యాలయంలో సీఐని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ.. మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా రక్షణ కల్పిస్తామని తెలిపారు. శాంతి పరిరక్షణలో స్థానిక ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ డివిజన్ యువజన అధ్యక్షులు అకేం రాఘవేందర్ యాదవ్ మాట్లాడుతూ.. నూతన సీఐ నాయకత్వంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ మరింత ప్రజానుకూలమైన (పీపుల్ ఫ్రెండ్లీ) సేవలు అందిస్తుందని



ఆశాభావం వ్యక్తం చేశారు. డివిజన్ యువత ఎప్పుడూ పోలీసులకు




బాసటగా ఉంటుందని, శాంతి భద్రతలను కాపాడటంలో తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లేష్ ముదిరాజ్‌తో పాటు పార్టీ నాయకులు మైసి రెడ్డి, నరేష్ యాదవ్, మధు, గోవింద్ రెడ్డి, మహేష్ కురుమ, ప్రశాంత్, పవన్ గుప్తా, సామల రాజు, శేఖర్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత మత్తువైపు కాకుండా క్రీడల వైపు సాగాలి

### - సారధి యువజన సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 31 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లో సారధి యువజన సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి వాలీబాల్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సారధి యువజన సంఘం అధ్యక్షుడు సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, నూతన సంవత్సర వేళ యువత మత్తుపదార్థాల వైపు కాకుండా క్రీడలు, ఆరోగ్యకరమైన కార్యకలాపాల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం పెరుగుతుందని తెలిపారు.
పోటీల్లో స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనగా, గెలుపొందిన జట్లకు సారధి యువజన సంఘం ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో.సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (సారధి యూత్ క్లబ్ అధ్యక్షుడు), కొప్పుల నవీన్ గౌడ్ (జనరల్ సెక్రటరీ),సురికంటి



మహేందర్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, సంరెడ్డి శశికాంత్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, సంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, నవారు చెన్న రెడ్డి, నోముల విట్టల్ యాదవ్, కొప్పుల కిషోర్ గౌడ్, కొప్పుల లక్ష్మన్ గౌడ్, కొప్పుల రోషన్ గౌడ్, కొప్పుల సాకేత్ గౌడ్, అక్కెం సంపత్ యాదవ్, గడ్డం సందీప్ యాదవ్, బుర్రోలు సాయి కుమార్, పి. సతీష్ రెడ్డి, తాటిపాముల శివ గౌడ్, ఎన్ను కార్తిక్ రెడ్డి, ఎండపల్లి సంతోష్ రెడ్డి, పసుల రవీందర్, లింగాల సంతోష్ గౌడ్, కె. ఉషాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేత అకేం రాఘవేందర్ యాదవ్

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 31 (వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ ప్రజలకు మరియు నియోజకవర్గ ప్రజలందరికీ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ యువజన అధ్యక్షులు అకేం రాఘవేందర్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే 2026 నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గడిచిన సంవత్సరంలో ఎదురైన సవాళ్లను అధిగమించి, కొత్త ఉత్సాహంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన కోరారు.
ప్రజల సేవలో నిరంతరం.. యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని, డివిజన్ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకమని రాఘవేందర్ యాదవ్ పేర్కొన్నారు. మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రజలకు ఏ కష్టం వచ్చినా, స్థానిక సమస్యల పరిష్కారంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పునరుద్ఘాటించారు.







## వృత్తి పట్ల అమితమైన ప్రేమ

### - ఏడాది కాలంలో ఒక్క రోజూ సెలవు తీసుకోని ఉపాధ్యాయుడు!

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 31 (వార్త వేదిక సూర్య):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (శివరాంపల్లి) లో బుధవారం ఒక అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి 2025 జనవరి నుండి డిసెంబర్ వరకు సంవత్సర కాలంలో ఒక్క రోజు కూడా సెలవు పెట్టకుండా విధులకు హాజరై రికార్డు సృష్టించారు.
శ్రీనివాస్ రెడ్డి క్రమశిక్షణను, సేవానిరతిని గుర్తిస్తూ 2025 సంవత్సరం చివరి రోజైన డిసెంబర్ 31న పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనునాయక్, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సరళమ్మ మరియు ఉపాధ్యాయ బృందం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. శ్రీనివాస్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు కూడా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. తమకు ఇష్టమైన ఉపాధ్యాయుడు ఇలాంటి అరుదైన గుర్తింపు పొందడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.




# మైలర్‌దేవ్‌పల్లి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- బిఆర్ఎస్ సీనియర్ నేత ఎడ్లకాడి సూర్యం**



**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 31 (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్లకాడి సూర్యం నియోజకవర్గ ప్రజలకు మరియు పార్టీ శ్రేణులకు నూతన సంవత్సర (2026) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే నూతన సంవత్సరం ప్రతి ఇంట్లో సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. గడిచిన కాలంలోని చేదు జ్ఞాపకాలను వీడి, కొత్త ఆశలతో, ఆశయాలతో అందరూ ముందుకు సాగాలని ఆయన కోరారు. ముఖ్యంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ అభివృద్ధిలో మరియు ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఈ ఏడాది అన్ని రంగాల్లో విజయం చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.

# అర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు ఆర్ఎస్ఐలకు ఆర్ఐగా పదోన్నతి

**నల్లగొండ,డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
అర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఆర్ఎస్ఐలకు, రిజర్వ్‌డ్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదోన్నతి పొందిన అధికారులకు స్టార్‌లను అందజేసి హృదయ



పూర్వకంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పదోన్నతులు కేవలం గౌరవమే కాకుండా మరింత బాధ్యతను కూడా పెంచుతాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే, శాఖ ప్రతిష్టను మరింత పెంచే విధంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, చట్ట పరిరక్షణలో న్యాయసమ్మతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, పదోన్నతి పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సీఐ రాము, ఆర్ఐ సంతోష్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేతపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**- గ్రామ సర్పంచ్ పెరికేటి రమేష్**

**గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**నాంపల్లి, డిసెంబర్ 31(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని కేతపల్లి గ్రామంలో నూతన సంవత్సర వేడుకలు ముందస్తుగా సందడిగా సాగాయి. బుధవారం గ్రామ సర్పంచ్ పెరికేటి రమేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శు



భాకాంక్షలు తెలియజేస్తూ, 'ఇందిరా మహిళా శక్తి' చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఈ చీరలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు


**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్ నేత**

**గట్టుప్పల, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
గట్టుప్పల మండల ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్ నేత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గతాన్ని సమీక్షించుకుంటు సరికొత్త నూతన ఉత్తేజం తో ముందుకు సాగాలని నిర్దిష్ట లక్ష్యలను రూపొందించుకొని యువత తమ ఆశయ సదనకై కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. 2026వ సంవత్సరం లో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అనుకున్న లక్ష్యలను సాధించాలని తెలిపారు.



# ఆపరేషన్ చబుత్రతో నల్గొండ జిల్లాలో కట్టడి

- రెండు రోజుల్లో 300 మందికిపైగా కౌన్సిలింగ్
- 337 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
- నూతన సంవత్సరం వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంట్లోనే జరుపుకోవాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ,డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా వ్యాప్తంగా నేరాలు, రోడ్డు ప్రమాదాలు, యువతలో పెరుగుతున్న చెడు అలవాట్ల ను కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ చేపట్టిన " ఆపరేషన్ చబుత్ర " కార్యక్రమం స్పష్టమైన ఫలితాలు ఇస్తోందని అన్నారు. గత రెండు రోజుల వ్యవధిలో జిల్లావ్యాప్తంగా 300 మందికి పైగా యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. పట్టుబడిన వారిలో అధిక శాతం యువకులే ఉండటం గమనార్హం అని తెలిపారు.

ఈ ఆపరేషన్‌లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై దృష్టి సారించడం జరిగింది. ఈ క్రమంలో 337 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అలాగే 62 పెట్టీ కేసులు నమోదు కాగా, అందులో 54 మందిని కోర్టులో హాజరు పరచడంతో రూ.56 వేల జరిమానా విధించబడింది.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటూ 100 కు పైగా వాహనాలను సీజ్ చేసి, మొత్తం 481 ట్రాఫిక్ చలాన్లు విధించి రూ.3,51,665 జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ పట్టణాల్లో అర్ధరాత్రి వేళ 30 ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహించి పట్టణాలను అష్టదిగ్బంధం చేసి జల్లెడ పట్టే విధంగా చెకింగ్‌లు చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ సహాయంతో మత్తు పదార్థాల కోసం తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్ వల్ల పట్టణాల్లో నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల తగ్గుదల కనిపిస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండటం తో ఆపరేషన్ చబుత్రను డిసెంబర్ 31 వరకు కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారు, అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతూ న్యూసెన్స్ సృష్టించే ఆవారా, పోకిరీల పై మరింత కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రానున్న డిసెంబర్ 31 వ తేదీని నల్గొండ జిల్లా ప్రజలు పోలీస్ శాఖ సహకారంతో " యాక్సిడెంట్ ఫ్రీ, ఇన్సిడెంట్ ఫ్రీ "గా మార్చాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంట్లోనే జరుపుకోవాలని సూచించారు. యువత తమ జీవితాలను సరైన దిశలో నడిపించి, తల్లిదండ్రులకు గర్వకారణంగా మారుతూ, సమాజానికి ఉపయోగపడే విధంగా 2026వ సంవత్సరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మోడీ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై

# సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

**లేబర్ కోడ్స్,వి బి జి రాంజీ,విద్యుత్ సవరణ చట్టాలు రద్దయ్యే వరకు పోరాట ఆగవు.**

**బండ శ్రీశైలం రైతు సంఘం రాష్ట్ర నాయకులు**

**మునుగోడు, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం రైతాంగం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం,సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణలు పిలుపునిచ్చారు.

బుధవారం సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం రౌండ్ టేబుల్ సమావేశం చండూరు మార్కెట్ యార్డులో ఏర్పుల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోట్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని మరింత దోపిడీ చేయడానికి అవకాశం ఇచ్చిందని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా వామపక్షాల మద్దతు 2005 లో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో పేదలు పొట్టలు కొట్టే విధంగా విబిజి రాంజీ చట్టం తేవడం దుర్మార్గమైన చర్యాని అన్నారు. రైతాంగానికి అండగా ఉంటామని చెప్పిన మోడీ సర్కార్ కనీస మద్దతు ధనల చట్టం చేయకపోగా విద్యుత్ సవరణ బిల్లు పేరుతో విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుపరం చేసి ప్రజల భారం పడేవిధంగా కొత్త చట్టం తెచ్చిందని విమర్శించారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ సహజ వనరులను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం మత విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి నిదానంగా మారిందని ఈ విధానాలపైన పెద్ద ఎత్తున ప్రజల్ని సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రైతు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త ప్రచార క్యాంపెయంలో భాగంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు కరపత్ర ప్రచారం ప్రచార జీపి జాతల ద్వారా ఐతే ప్రజల్ని చైతన్యం చేస్తామని తెలిపారు. జనవరి 19న కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలపైన ఇప్పుడు తెచ్చిన చట్టాల పైన దేశవ్యాప్తంగా నిర్వహించే ర్యాలీలు సభలు లో భాగంగా నల్లగొండలో నిర్వహించే సభకు కార్మికులు రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కర్నాటి మల్లేశం నాంపల్లి చంద్రమౌళి,చాపల మారయ్య, బొట్టు శివ కుమార్, సాగర్ల మల్లేష్ ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దోటి వెంకన్న, సిఐటియు సీనియర్ నాయకులు మోగుదాల వెంకటేశం, సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ, బి ఆర్ టి యు పట్టణ అధ్యక్షులు దశరథ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏసు,సిఐటియు మండల కన్వీనర్లు వరికుప్పల ముత్యాలు, ఎదుర్ల సునీత, ఏర్పుల పద్మ, నాయకులు కొమ్ము లక్ష్మయ్య, కొట్టం యాదయ్య ,యాసరాని శ్రీను టేకుమట్ల కృష్ణ అచ్చిన శ్రీను, రేవెల్లి యాదయ్య, వల్లూరి శ్రీశైలం, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, పగిళ్ల మధు,గ్రామపంచాయత యూనియన్ రాజు నాయక్, అంగన్వాడీ టీచర్ కంచుకుంట్ల సరిత, మున్సిపల్ యూనియన్ నాయకులు బీపంగి నాగరాజు, నక్క నరసింహ, చేకూరి బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ క్రీడల్లో పాల్గొన్న చెరువు అన్నారం విద్యార్థులు

**నల్లగొండ, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
కట్టంగూరు మండలంలోని చెరువు అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న తేలు అవంతిక మరియు 8వ తరగతి చదువుతున్న అద్దంకి వర్షిత్ అను విద్యార్థులు ఇటీవల చెరువు అన్నారం హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ అండర్ 14 బాలబాలికల ఉమ్మడి నల్లగొండ జిల్లా సెలక్షన్స్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 14 బాలబాలికల హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికై,ఈనెల 27 నుండి 29 వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 14 బాలబాలికల హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందాల రమ,వ్యాయామ ఉపాధ్యాయులు చింతకాయల పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రీడాకారులకు ప్రశంస పత్రాలను అందజేశారు. వీరి ఎంపిక పట్ల గ్రామ సర్పంచ్ చిలుముల సైదులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ కోటిలింగం, లింగయ్య మరియు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



# భువనగిరి పట్టణంలో ఎన్నికల ముందే డబల్ బెడ్ రూమ్‌లు లబ్ధిదారులకు ఇవ్వాలి

**సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టిపల్లి అనురాధ**

**భువనగిరి, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
భువనగిరి పట్టణ కమిటీ సమావేశానికి పట్టణ కార్యవర్గ సభ్యుడు బందెల ఎల్లయ్య అధ్యక్షత వహించారు. సింగన్నగూడెం బైపాస్ దగ్గర 444 నాలుగు లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఎన్నికల ముందు పంపిణీ చేసినారు. కానీ ఇంతవరకు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం అధికారుల పాలకులది అని రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాట్లాడుతూ బట్టుపల్లి అనురాధ అన్నారు డబల్ బెడ్రూంలో మొదలుపెట్టి ఎనిమిది సంవత్సరాలు దాటుతున్న అవి స్థిల వ్యవస్థలకు చేరినవి ఎన్నికల ముందు హడావుడి చేసి ఇండ్ల నెంబర్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. రెండు సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేసిన నిమ్మకు నీరెత్తినట్లు పాలకులు అధికారులు ఉన్నారు. అదేవిధంగా సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఇంటిగ్రేడ్ మార్కెట్ కట్టి మూడు సంవత్సరాలు అవుతున్న చిరు వ్యాపారులకు ఇవ్వాలని రోడ్లపై ఫుట్పాత్ లేకుండా చేస్తామని ఈ చిన్న రోడ్లలో యాక్సిడెంట్లు అవుతున్నాయని రోడ్లపై ఫుట్పాత్లు ఎత్తివేస్తామని చిరు వ్యాపారులకు అందర్నీ ఒకే దగ్గరికి చేర్చి వ్యాపారాలు కొనసాగించాలని గత ప్రభుత్వాలు తెలిపినవి. అయినా ఇప్పటివరకు వ్యాపాలకు అందించలేని పరిస్థితి భువనగిరి పట్టణంలో ఇరువైపులా ఫుట్ పాత్ పై టైల్స్ వేస్తున్నారు అవి నాణ్యత లేకుండా ఒక క్రమ పద్ధతిలో వేయడం లేదు రెండు మూడు నెలలు అవుతున్నా ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నవిపట్టణంలోని మెయిన్ రోడ్లలో వర్షం వస్తే జగదేపూర్ చౌరస్తా, బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, కాలేజ్ గ్రౌండ్ నీరు నిలిచి చెరువు లాగా మారుతున్నవి. అండర్ డ్రైనేజీ కట్టిన అవి సరిగ్గా రంధ్రాలు లేక వర్షపు నీరు వెళ్లకుండా




రోడ్లపై నిలిచి ఉంటున్నవి అంబేద్కర్ చౌరస్తా వద్ద సిగ్నల్స్ కూడా పనిచేయడం లేదు అన్ని చౌరస్తాలలో పోలీస్ ట్రాఫిక్ సిబ్బంది పెట్టాలని విచ్చలవిడిగా బైపాస్ లో వర్ఫ్ బోర్డ్ ప్రభుత్వము ఎస్సీలకు బీసీలకు వ్యవసాయ భూముల లో ప్లాట్లు చేసి 15 20 ఫీట్లు రోడ్లు మాత్రమే చేసి అమ్ముకుంటున్నారు దాంట్లో పెద్ద పెద్ద బిల్డింగులు కడుతున్న మున్సిపల్ అధికారులు చూడి చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ అధికారులు వారి కింద ఉన్న సూపర్వైజర్ లను అసిస్టెంట్లను పెట్టుకొని అనేక డబ్బులు వసూలు చేస్తున్నారు. మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు ఇరువైపులా పర్మిషన్ లేకుండా అనేక ఇండ్లు నిర్మిస్తున్నారు. ఈ సమస్యలపై సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని పట్టణ కమిటీ సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈ సమావేశానికి పట్టణ కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య, వనం రాజు, కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వలదాస్ అంజయ్య. తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఐసి క్యాలెండర్ ఆవిష్కరించిన సిబిఐ మాజీ ఆఫీసర్ జేడీ లక్ష్మీనారాయణ

**గట్టుప్పల, డిసెంబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
హైదరాబాద్‌లోని జరిగిన ఎల్ఐసి జీవిత బీమా సదస్సులో ఎల్ఐసి ఏజెంట్, క్లబ్ నెంబర్ గట్టుపల ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ కర్నాటి రాము రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ని సిబిఐ మాజీ ఆఫీసర్ జేడీ లక్ష్మీనారాయణ బుధవారం ఆవిష్కరించారు. కస్టమర్లకు వినియోగదారులకు మంచి సేవలు అందించాలని సూచించారు. దేశంలోని గొప్ప సమస్యలు ఎల్ఐసి ఒకటని పేర్కొన్నారు ప్రతి ఒక్కరు జీవిత బీమా పాలసీ ఉండాలని ఇచ్చేది గారు సూచించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# శ్రేయస్ అయ్యర్ రీ-ఎంట్రీకి బ్రేకులు!

టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అభిమానులకు ఇది మింగుడుపడని వార్త. ఆస్ట్రేలియా పర్యటనలో గాయపడిన అయ్యర్, త్వరలోనే జట్టులోకి వస్తాడని అందరూ ఆశించారు. కానీ అతని కోలుకునే ప్రక్రియ మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు అయ్యర్ అందుబాటులో ఉండటం కష్టమేనని తెలుస్తోంది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం



అతని ఫిట్‌నెస్‌పై కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం బెంగళూరులో శిక్షణ పొందుతున్న శ్రేయస్ అయ్యర్, నెట్స్‌లో బాగానే బ్యాటింగ్ చేస్తున్నాడు. కానీ ఆస్ట్రేలియాలో తగిలిన గాయం కారణంగా అతని శరీర బరువు దాదాపు 6 కిలోలు తగ్గిపోయింది. బరువు మళ్ళీ పెరుగుతున్నప్పటికీ అతని శరీరంలో కండరాల సాంద్రత తగ్గిపోయిందని వైద్యులు గుర్తించారు. దీనివల్ల అతని శారీరక బలంపై ప్రభావం పడిందని, పూర్తి స్థాయిలో కోలుకోకుండా మైదానంలోకి దింపడం రిస్క్ అని బీసీసీఐ భావిస్తోంది. అయ్యర్ వన్డే ఫార్మాట్‌లో అత్యంత కీలక ఆటగాడు కావడంతో, అతని విషయంలో తొందరపడకూడదని బోర్డు నిర్ణయించుకుంది. ఫిట్‌నెస్ నిరూపించుకోవడానికి శ్రేయస్ అయ్యర్ ముంబై తరపున విజయ్ హజారే ట్రోఫీ ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 3, 6 తేదీల్లో జరిగే లీగ్ మ్యాచ్‌ల్లో అతను ఆడతాడని అందరూ భావించారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అతను ఈ టోర్నీలో పాల్గొనే అవకాశం లేదని సమాచారం. జనవరి 9 నాటికి అతనికి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లభించే అవకాశం ఉంది, అయితే ఇది న్యూజిలాండ్ సిరీస్ ప్రారంభానికి కేవలం రెండు రోజుల ముందు మాత్రమే కావడం గమనార్హం. మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండా నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లోకి తీసుకోవడం సెలెక్టర్లకు సవాలుగా మారింది. ఒకవేళ శ్రేయస్ అయ్యర్ న్యూజిలాండ్ సిరీస్‌కు దూరం అయితే, నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి రుతురాజ్ గైక్వాడ్ సిద్ధంగా ఉన్నాడు. ఇటీవల సౌతాఫ్రికా పై అద్భుతమైన సెంచరీతో రుతురాజ్ అదిరిపోయే ఫామ్‌లో ఉన్నాడు. అయ్యర్ గైర్హాజరీలో రుతురాజ్‌కు తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం. శ్రేయస్ అయ్యర్ తన కెరీర్‌లో ఇప్పటికే పలుమార్లు వెన్ను గాయంతో బాధపడ్డారు. అందుకే ఈసారి మెడికల్ టీమ్ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.

# ఛాన్స్ ఎవరికి దక్కేనో..?





న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు భారత జట్టు ఎంపిక ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. జట్టులో వికెట్ కీపర్ స్థానం కోసం ముగ్గురు స్టార్ ప్లేయర్స్ మధ్య గట్టి పోటీ నెలకొంది. సీనియర్ ప్లేయర్ రిషబ్ పంత్, యంగ్ డైనమైట్ ఇషాన్ కిషన్, యువ సంచలనం ధ్రువ్ జురెల్, ఈ ముగ్గురూ రేసులో ఉన్నారు. అయితే ఇది కేవలం వికెట్ కీపర్ సమస్య కాదు, జట్టులో ఎవరి రోల్ ఏంటి అనే దానిపైనే సెలెక్షన్ ఆధారపడి ఉంటుంది. ఓపెనర్ కు బ్యాకప్ కావాలా లేక మిడిల్ ఆర్డర్ లో ఫినిషర్ కావాలా అనే క్లారిటీ సెలెక్టర్లకు ఉండాలి. ప్రస్తుతం ఈ ముగ్గురి ఫామ్ ను బట్టి చూస్తే, తుది జట్టులో ఎవరికి చోటు దక్కే అవకాశం ఉందో ఓ లుక్కేద్దాం. యువ కెరటం ధ్రువ్ జురెల్ దేశవాళీ క్రికెట్‌లో దుమ్మురేపుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఉత్తర ప్రదేశ్ తరపున ఆడుతున్న జురెల్, తన బ్యాటింగ్ విశ్వరూపాన్ని చూపిస్తున్నాడు. ఆడిన మొదటి మూడు ఇన్నింగ్స్ ల్లోనే ఏకంగా 307 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. బంతిని ఫుట్ బాల్ లా చూస్తూ.. క్రీజులో నిలదొక్కుకోవడం, అవసరమైనప్పుడు గేర్ మార్చి హిట్టింగ్ చేయడం జురెల్ లో కనిపిస్తున్న స్పెషాలిటీ. అయితే వన్డే జట్టులోకి నేరుగా ఎంపికవడానికి ఇది సరిపోతుందా అనేది ప్రశ్న. లిస్ట్ క్రికెట్ లో అతనికి ఇంకా పెద్దగా అనుభవం లేదు. భవిష్యత్తు కోసం జురెల్ ను సిద్ధం చేయవచ్చు కానీ, ప్రస్తుతానికి ప్రధాన కీపర్ గా అతను ఇంకా నిరూపించుకోవాల్సింది ఉంది. రిషబ్ పంత్ అంటేనే మ్యాచ్ విన్నర్ అనే పేరుంది. 31 వన్డేల్లో 33.50 సగటుతో 871 పరుగులు చేసిన మంచి ట్రాక్ రికార్డ్ అతని సొంతం. టాలెంట్ పరంగా చూస్తే పంత్ కు ఎవరూ సాటిరారు. కానీ ప్రస్తుత ఫామ్ మాత్రం అతనికి మైనస్‌గా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో గుజరాత్‌పై చేసిన 70 పరుగులు మినహా మిగతా రెండు ఇన్నింగ్స్ ల్లో పంత్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఒకవైపు పోటీదారులు సెంచరీలతో చెలరేగుతుంటే, పంత్ మాత్రం నిలకడ లేమితో సతమతమవుతున్నాడు. కేవలం గత రికార్డులను చూసి ఎంపిక చేయడం కంటే, ఇప్పుడు ఎవరు టచ్‌లో ఉన్నారనేది ముఖ్యం కాబట్టి పంత్ ఈ రేసులో కాస్త వెనుకబడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న ఆప్షన్లలో ఇషాన్ కిషన్ క్లియర్ ఫేవరెట్‌గా కనిపిస్తున్నాడు. ఇప్పటికే 27 వన్డేల్లో 42.40 సగటుతో ఏకంగా 933 పరుగులు చేసిన అనుభవం ఇషాన్ సొంతం. ఇందులో ఒక అద్భుతమైన డబుల్ సెంచరీ కూడా ఉంది. ఇక రీసెంట్ ఫామ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటకపై ఆరో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి కేవలం 39 బంతుల్లోనే 125 పరుగులు బాది రికార్డు సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఇషాన్ ప్రస్తుతం బౌలర్లను ఒక ఆట ఆడుకుంటున్నాడు. భారత జట్టుకు మిడిల్ ఆర్డర్‌లో ఒక లెఫ్ట్ హ్యాండర్ అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో కూడా ఇషాన్ కిషన్‌కే ఎక్కువ మార్కులు పడుతున్నాయి. రిషబ్ పంత్ కూడా లెఫ్ట్ హ్యాండరే అయినప్పటికీ, ఇషాన్ కిషన్ గేమ్ టెంపోను మార్చే విధానం అద్భుతం. అతను వార్మ్ అప్ అవ్వడానికి ఎక్కువ బంతులు తీసుకోడు, వచ్చిన వెంటనే అటాక్ మొదలుపెడతాడు. అంతేకాకుండా



6వ స్థానంలో బ్యాటింగ్ చేసి సక్సెస్ అవ్వడం ద్వారా, జట్టుకు అవసరమైన ఫ్లెక్సిబిలిటీని ఇస్తున్నాడు. అంటే ఓపెనర్ గానే కాకుండా ఫినిషర్ గా కూడా తాను పనికొస్తానని నిరూపించుకున్నాడు. ఇక మొత్తంగా చూస్తే ప్రస్తుతం అందరి ఫోకస్ ఇషాన్ కిషన్ వైపే ఉంది. మిడిల్ ఆర్డర్‌లో లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కుదిరేలా చూడాలన్నా, వేగంగా ఆడే సత్తా ఉన్నవాళ్లు కావాలన్నా ఇషానే బెస్ట్ ఛాయిస్. జురెల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ, అతన్ని ట్రావెల్ రిజర్వ్‌గా లేదా బ్యాకప్‌గా ఉంచే అవకాశం ఉంది. ఇక పంత్ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేసి మళ్లీ గాడిలో పడేవరకు వేచి చూడక తప్పదు. కాబట్టి న్యూజిలాండ్ సిరీస్‌కు ఇషాన్ కిషన్‌కే వికెట్ కీపర్‌గా బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. చూడాలి మరి సెలక్టర్లు ఎలాంటి ట్విస్టులు ఇస్తారో.

## ఫిఫా నుంచి టీ20 ప్రపంచకప్ వరకు

# పూర్తి షెడ్యూల్ విడుదల



క్రీడాభిమానులకు నూతన సంవత్సరం 2026 ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ నుంచి ప్రపంచం మెచ్చే ఫిఫా వరల్డ్ కప్ వరకు ఎన్నో ప్రతిష్టాత్మక టోర్నీలకు 2026 వేదికగా నిలవనుంది. వింటర్ ఒలింపిక్స్‌తో పాటు కామన్వెల్త్ గేమ్స్ కూడా 2026లోనే సందడి చేయనున్నాయి. మరికొద్దీ గంటల్లో యావత్ ప్రపంచం కొత్త సంవత్సరానికి స్వాగతం పలకనుంది. ఈ శుభ సందర్భంగా మైఖేల్ తెలుగు.. తమ అభిమానుల కోసం స్పోర్ట్స్ క్యాలెండర్ 2026ను మీ మందుకు తీసుకొచ్చింది. పలు ప్రపంచకప్ టోర్నీల నేపథ్యంలో 2026ను అభిమానులు ప్రపంచకప్ నామ సంవత్సరంగా గుర్తు పెట్టుకోనున్నారు.

# అభిషేక్ శర్మనే టీమిండియా ప్లేయర్ ఆఫ్ ది ఇయర్

### టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్



ఈ ఏడాది భారత క్రికెట్ జట్టుకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. వైట్ బాల్ క్రికెట్‌లో దుమ్మురేపిన భారత జట్టు.. టెస్ట్ క్రికెట్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపర్చింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఆసియాకప్ 2025ను భారత్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్‌ను సమం చేసుకున్న భారత జట్టు.. సొంతగడ్డపై సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది. ఈ ఓటమి ఈ ఏడాది భారత జట్టుకు చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ, రోహిత్ శర్మలు.. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగారు. ఒక్క ఫార్మాట్‌లోనే ఆడినా.. అద్భుత ప్రదర్శన కనబర్చారు. అయితే టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాత్రం ఈ ఏడాది భారత్ తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆటగాడిగా అభిషేక్ శర్మ పేరును సూచించాడు. తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా అభిషేక్ శర్మపై ప్రశంసల జల్లు కురిపించాడు. అతను టీమిండియా తదుపరి ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడని తెలిపాడు. అభిషేక్ శర్మ వన్డే ఫార్మాట్‌లో ఆడితే చూడాలని ఉందని కూడా చెప్పాడు. 'ఈ ఏడాది భారత క్రికెట్‌లోకి కేవలం అభిషేక్ శర్మ మాత్రమే రాలేదు. భారత క్రికెట్ తుదపరి తరం ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడు జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. ఈ ఏడాది భారత్ తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆటగాడు ఎవరైనా ఉన్నారంటే.. అది కచ్చితంగా అభిషేక్ శర్మనే. అతను ఈ ఏడాది అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. తన విధ్వంసంతో భారత జట్టు పవర్ ప్లే బ్యాటింగ్ శైలినే మార్చేసాడు. అతని ప్రదర్శన అసాధారణంగా ఉంది. అతను వన్డే ఫార్మాట్‌లో ఆడితే చూడాలని ఉంది. బహుషా అతను ఈ ఏడాది పురుషుల టీమ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలుస్తాడని నేను భావిస్తున్నా.'అని అశ్విన్



చెప్పుకొచ్చాడు. ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో మాత్రమే టీమిండియాకు ప్రాతినిథ్యం వహించిన అభిషేక్ శర్మ.. 21 మ్యాచ్‌ల్లో 42.95 సగటు, 193.46 స్ట్రైక్‌రేట్‌తో 859 పరుగులు చేశాడు. ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. భారత గెలిచిన ఆసియా కప్ 2025 జట్టులో కూడా అభిషేక్ శర్మ సభ్యుడిగా ఉన్నాడు. ఈ టోర్నీలో 7 మ్యాచ్‌ల్లో 200 స్ట్రైక్‌రేట్‌తో 214 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో షెఫాలీ వర్మ జైత్రయాత్ర..



అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజాగా విడుదల చేసిన మహిళా టీ20 ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు సత్తా చాటారు. ముఖ్యంగా టీమిండియా డాషింగ్ ఓపెనర్ షెఫాలీ వర్మ తన అద్భుత ఫామ్‌తో ర్యాంకింగ్స్‌లో భారీ జంప్ చేసింది. శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్‌లో పరుగుల వరద పారించిన షెఫాలీ, ఇప్పుడు తన తోటి క్రీడాకారిణి స్మృతి మంధాన స్థానానికే ఎసరు పెడుతోంది. శ్రీలంకతో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో షెఫాలీ వర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయింది. మొదటి నాలుగు మ్యాచ్‌ల్లోనే ఆమె ఏకంగా 236 పరుగులు సాధించింది. ఇందులో మూడు వరుస హాఫ్ సెంచరీలు ఉండటం విశేషం. 118 సగటుతో, 185కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన షెఫాలీ, ఈ సిరీస్‌లో 200 పరుగుల మైలురాయిని దాటిన తొలి బ్యాటర్‌గా నిలిచింది. ఆమె బ్యాట్ నుంచి 36 ఫోర్లు, 5 సిక్సర్లు జాలువారాయి. ఈ నిలకడైన ఆటతీరు ఆమెకు ర్యాంకింగ్స్‌లో పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. తాజా ర్యాంకింగ్స్‌లో షెఫాలీ వర్మ ఏకంగా నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 10వ స్థానం నుంచి 6వ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం షెఫాలీ 736 రేటింగ్ పాయింట్లతో ఉండగా, మూడో స్థానంలో ఉన్న స్మృతి మంధాన 767 పాయింట్లతో ఉంది.

వీరిద్దరి మధ్య వ్యత్యాసం కేవలం 31 పాయింట్లే. షెఫాలీ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే త్వరలోనే స్మృతిని వెనక్కి నెట్టి టాప్-3లోకి దూసుకెళ్లే అవకాశం ఉంది. మరోవైపు టాప్-10లో భారత్ నుంచి ముగ్గురు బ్యాటర్లు చోటు దక్కించుకున్నారు. స్మృతి (3), షెఫాలీ (6) తో పాటు జెమీమా రోడ్రిగ్స్ 10వ స్థానంలో నిలిచింది. మహిళల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా స్టార్ బెత్ మూనీ 794 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వెస్టిండీస్ ఆల్ రౌండర్ హేలీ మాథ్యూస్ 774 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 615 పాయింట్లతో 15వ స్థానంలో స్థిరంగా కొనసాగుతోంది. భారత ఓపెనర్లు ఇద్దరూ టాప్-5లో పోటీ పడుతుండటం టీమిండియాకు రాబోయే వరల్డ్ కప్ ముందు శుభపరిణామంగా కనిపిస్తోంది.

## టోర్నీ నుంచి అర్ధాంతరంగా


# వైదొలిగిన షాహీన్ షా అఫ్రిదీ

పాకిస్థాన్ స్టార్ పేసర్ షాహీన్ షా అఫ్రిదీకి ఆస్ట్రేలియా గడ్డపై గట్టి షాక్ తగిలింది. బిగ్ బాష్ లీగ్‌లో మెరుపులు మెరిపిద్దామని వెళ్లిన ఈ స్పీడ్‌స్టర్, అనూహ్యంగా గాయం బారిన పడి టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆదేశాల మేరకు అతను ఆస్ట్రేలియాను వీడి స్వదేశానికి బయలుదేరాడు. ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్ కప్ దృష్ట్యా రిస్క్ తీసుకోవడం ఇష్టం లేక పీసీబీ ఈ నిర్ణయం తీసుకుంది. బ్రిస్బేన్ హీట్ జట్టు తరపున ఆడుతున్న షాహీన్ అఫ్రిదీకి, డిసెంబర్ 27న అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయమైంది. బౌలింగ్ చేస్తున్న సమయంలో 14వ ఓవర్లో అతని కుడి మోకాలికి తీవ్రమైన నొప్పి రావడంతో, అతను మైదానంలోనే కుంటుతూ కనిపించాడు. కనీసం తన ఓవర్‌ను కూడా పూర్తి చేయలేక మధ్యలోనే డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయాడు. మోకాలి గాయం తీవ్రతను గమనించిన పీసీబీ, అతనికి సరైన చికిత్స అందించేందుకు వెంటనే పాకిస్థాన్‌కు తిరిగి రావాలని కోరింది. తన నిష్క్రమణపై షాహీన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "బ్రిస్బేన్ హీట్ టీమ్, ఫ్యాన్స్ చూపించిన ప్రేమకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఊహించని గాయం వల్ల బోర్డు నన్ను వెనక్కి పిలిచింది. త్వరలోనే మళ్ళీ మైదానంలోకి వస్తానని ఆశిస్తున్నాను. అప్పటి వరకు నా టీమ్‌కు బయట నుంచే మద్దతు ఇస్తాను" అని పేర్కొన్నాడు. ఫిబ్రవరిలో జరగబోయే వరల్డ్ కప్ నాటికి షాహీన్ ఫిట్‌నెస్ పాక్ జట్టుకు చాలా కీలకం. అందుకే పీసీబీ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో అతనికి చికిత్స అందించనున్నారు. నిజానికి ఈసారి బిగ్ బాష్ లీగ్ షాహీన్ అఫ్రిదీకి అస్సలు కలిసిరాలేదు. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయగలిగాడు. పైగా అతని ఎకానమీ రేటు 11.19గా ఉంది, అంటే బ్యాటర్లు అతడిని చితక్కొట్టారు. డెబ్యూ మ్యాచ్‌లోనే వరుసగా రెండు బీమర్లు (హై ఫుల్ టాస్) వేసినందుకు అంపైర్లు అతడిని బౌలింగ్ నుంచి తొలగించారు. ఆరంభంలోనే అపశ్రుతి ఎదురైన షాహీన్, ఇప్పుడు గాయంతో సీజన్ మొత్తానికి దూరం కావడం అతని ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేస్తోంది.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# సహనా..సహనా సాంగ్ కొత్తగా చూసారు



ప్రభాస్‌తో కలిసి 'ది రాజాసాబ్' అంటూ సందడి చేసేందుకు నిధి అగర్వాల్ సిద్ధమయ్యారు. వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన ఈ సినిమా జనవరి 9న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా నిధి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. రాజాసాబ్ విడుదలయ్యాక నా అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి చెబుతాను. తెలుగులో మూడు సినిమాలు చేస్తున్నా. ఇతర భాషల్లోనూ కొన్నిటికి సైన్ చేశా. 2026 మొత్తం బిజీనే. నాకు ఓటీటీ సినిమాలంటే ఇష్టం. డైరెక్ట్ ఓటీటీ ప్రాజెక్ట్‌లు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నా. మంచి కథ ఉంటే కచ్చితంగా చేస్తా. 2025లో రెండు ప్రత్యేక అనుభవాలు ఉన్నాయి. రాజాసాబ్ షూటింగ్, 'హరి హర వీరమల్లు' ప్రచార సమయంలో పవన్ నన్ను ప్రశంసించడం ఎప్పటికీ మర్చిపోలేనని నిధి చెప్పారు. ఇకపోతే రాజాసాబ్‌లో ఈ సినిమాలో ప్రతిఒక్కరి పాత్రకు ప్రాధాన్యం ఉంది. ప్రభాస్ 6.2 అడుగులు, నేను 5.7 అడుగులు.. ఆయన హైట్‌ను బ్యాలెన్స్ చేయడం కోసం పెద్ద హీల్స్ వేసుకుని యాపిల్ బాక్స్‌లపై నిల్చున్నా. సహనా సహనా సాంగ్‌ను స్క్రీన్‌పై కొత్తగా చూస్తారు. కాస్ట్యూమ్స్ చాలా కలర్‌ఫుల్‌గా కనిపిస్తాయి. నిర్మాత ఏ విషయంలోనూ రాజీ పడలేదు. తెర పైనే కాదు.. నిజజీవితంలోనూ ప్రభాస్ స్వీట్ పర్సన్. నా కెరీర్‌లో అంత మంచి వ్యక్తిని చూడలేదు. ఆయన అతిథి మర్యాదల గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఇంటి నుంచి భోజనం తెప్పిస్తారు. నేను విరామ సమయంలో కుటుంబంతో గడుపుతాను. ధ్యానం చేసుకుంటా. సామాజిక సేవ కూడా చేస్తాను. కానీ, దాని గురించి బయటకు చెప్పడం నాకు ఇష్టం లేదు. విదేశాల్లో షూటింగ్‌కు వెళ్లినప్పుడు చిన్న గ్యాస్ సిలిండర్ వెంట తీసుకెళ్తాను. ప్రతిరోజు టిఫిన్, డిన్నర్ నేనే వండుకుంటాను అని వెల్లడిరచారు.




# సంక్రాంతికి సందడి చేయనున్న చిరు, వెంకీ

## ఆర్ యూ రెడీ సాంగ్ ప్రోమో విడుదల

'ఆర్ యూ రెడీ' అంటూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు అగ్రకథానాయకులు చిరంజీవి, వెంకటేశ్. అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి హీరోగా నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. వెంకటేశ్ అతిథిపాత్రలో సందడి చేయనున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా 'ఆర్ యూ రెడీ' అంటూ సాగే పాట ప్రోమోను తాజాగా విడుదల చేశారు. ఈ పూర్తిపాట డిసెంబర్ 30న రానుంది. అగ్ర కథానాయకులు చిరంజీవి, వెంకటేశ్ కలిసి స్టెప్పేస్తే.. థియేటర్లలో ప్రేక్షకుల సందడి ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పుడా అపురూప ఘట్టాన్ని 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంతో తెరపై చూపించనున్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. ఆయన దర్శకత్వంలో చిరంజీవి `నయనతార జంటగా నటించిన ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించారు. వెంకటేశ్ ప్రత్యేక పాత్ర పోషించారు. ఇందులో చిరు ` వెంకీ కలయికలో ఓ పాట తెరకెక్కించినట్లు ఇప్పటికే తెలిపారు. ఇప్పుడా 'మెగా విక్టరీ మాస్ గీతం'ను ఈనెల 30న బయటకు వదలనున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. అందులో చిరంజీవి, వెంకటేశ్ స్టైలిష్ లుక్స్‌లో.. హుషారుగా స్టెప్పేస్తూ కనిపించారు. ఈ వినోదాత్మక కుటుంబ కథా చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 12న థియేటర్లలోకి రానుంది. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

# ఛాంపియన్ ప్రతి ఒక్కరూ మెచ్చే సినిమా



కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా 'ఛాంపియన్ అన్నారు హీరో రోషన్. ఈ చిత్రం యదార్థగాధలకు ప్రతిరూపం అన్నారు. రోషన్,. అనస్వర రాజన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని ప్రదీప్ అద్వైతం తెరకెక్కించారు. స్వప్న దత్, జీకే మోహన్, జెమినీ కిరణ్ నిర్మించారు. నందమూరి కల్యాణ్ చక్రవర్తి ముఖ్య పాత్ర పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. 'ఛాంపియన్' నాకెంతో ప్రత్యేకమైన సినిమా అన్నారు హీరో రోషన్. 'ఇది పిల్లలతో కలిసి చూడాల్సిన చిత్రం. ఇది ప్రతి ఒక్కరికీ నచ్చింది' అన్నారు దర్శకుడు ప్రదీప్ అద్వైతం. ఈ కార్యక్రమంలో నందమూరి కల్యాణ్ చక్రవర్తి, స్వప్న దత్, జెమినీ కిరణ్, జీకే మోహన్, అనస్వర రాజన్, మిక్కీ జే మేయర్, రచ్చ రవి, సంజయ్ బలగం, యశ్ తదితరులు పాల్గొన్నారు.



# కూలీపై విమర్శలు స్వాగతించిన లోకేశ్ కనగరాజ్

తన గత చిత్రంపై చాలా విమర్శలు వచ్చాయని వాటిని సరిదిద్దుకుంటానని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. రజనీకాంత్ హీరోగా ఆయన తెరకెక్కించిన చిత్రం 'కూలీ'. ఈ ఏడాది ఆగస్టులో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా గురించి లోకేశ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని విడుదల సమయంలో వచ్చిన విమర్శల గురించి ప్రస్తావించారు. కూలీ' సినిమాపై ఎన్నో విమర్శలు వచ్చాయి. నేను తర్వాత తీయనున్న చిత్రంలో వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తాను. అన్ని ట్రోల్స్ వచ్చినప్పటికీ ప్రేక్షకులు రజనీకాంత్ కోసం సినిమా చూశారు. దీనికి రూ.500 కోట్లు వచ్చాయని నిర్మాతలు చెప్పారు. ఈ విషయంలో అందరికీ ధన్యవాదాలు చెప్పాలి. నేను అంచనాల ఆధారంగా కథలు రాయలేను. రాసుకున్న కథలోని పాత్రలు ప్రేక్షకుల అంచనాలు అందుకుంటే ఆనందిస్తాను. ఒకవేళ అలా అందుకోలేకపోతే.. తర్వాత సినిమాలో అయినా వాటికోసం ప్రయత్నిస్తాను' అని తెలిపారు. రజనీకాంత్, నాగార్జున, శ్రుతి హాసన్, సత్యరాజ్, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా రజనీ తన మార్క్‌తో అలరించారు. 'వార్ 2'తో పోటీపడిన ఈ మూవీ రూ.500 కోట్లు వసూలు చేసింది. స్నేహితుడి ఆకస్మిక మరణం వెనక కారణాలను తెలుసుకునే దేవ పాత్రలో రజనీకాంత్ కనిపించారు.

# సల్మాన్ బర్త్‌డే.. చిరు స్పెషల్ విషెస్



బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ శనివారం 60వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా అతడికి సినీ, క్రీడా. రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఇక సల్మాన్ బర్త్‌డేను పురస్కరించుకుని టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. సల్మాన్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ చిరంజీవి ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశారు. నా ప్రియమైన సోదరుడు సల్మాన్ ఖాన్‌కు 60వ పుట్టినరోజు శుభాకాంక్షలు. సల్లూ భాయ్, ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకున్న నీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ఏడాది నీకు అపారమైన ఆనందాన్ని, ఆయురారోగ్యాలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.నిన్ను స్నేహితుడని పిలవడం మా లాంటి వారికి దక్కిన అదృష్టం. నీవు మరెన్నో విజయాలు అందుకోవాలి. ఈ రోజంతా సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అంటూ చిరంజీవి రాసుకోచ్చాడు. గతంలో చిరంజీవి నటించిన 'గాడ్ ఫాదర్' సినిమాలో సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో మెరిసిన విషయం తెలిసిందే.

# ఒకే ఇమేజ్‌కు పరిమితం కావాలనుకోవట్లేదు!

"ఒక నటిగా ఎలాంటి పాత్రలోనైనా నటించగలదు అని ప్రేక్షకులు అనుకోవాలని కోరుకుంటున్నాన"ని అంటోంది కథానాయిక రష్మిక. 'ఛావా', 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్' లాంటి బ్లాక్‌బస్టర్ హిట్‌లను తన ఖాతాలో వేసుకొని ఈ ఏడాదికి గుడ్‌బై చెప్పేసిందామె. వరుస చిత్రాలతో జోరుమీదున్న ఈ తార.. త్వరలో 'మైసా' అనే నాయికా ప్రాధాన్య చిత్రంతో తెరపైకి రావడానికి సన్నద్ధమవుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక.. ఈ ఏడాదికి ముగింపు పలకడం, రాబోయే పలు భాషల్లో నటించడం గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది."ఈ ఏడాది గురించి చెప్పాలంటే.. చాలా గర్వపడుతున్నా. ప్రతి సంవత్సరం ఇలాగే ఉంటుందని కాదు.. కానీ 2025 విజయవంతంగా గడిచింది. బహుశా భవిష్యత్తులో పరిస్థితులు ఇంకా మెరుగుపడవచ్చు. లేదంటే అలాగే ఉండొచ్చు. కానీ నేను చేసిన అన్ని పనులకు.. నా స్నేహితులు, కుటుంబం సంతోషంగా ఉండటం చూశాను. ఆ ఆనందం నాపై ప్రభావితం చూపిస్తుంది. 2025లో నేను అందుకున్న ప్రతిదానికీ గర్వంగా, సంతృప్తిగా ప్రేక్షకుల నుంచి అపారమైన ప్రేమను పొందాను"."నేను ఒక నటిని.. ఎంటర్‌టైనర్‌ని అనే విషయం నాకు బాగా తెలుసు. నేను ప్రేక్షకులను అలరించాలనుకుంటున్నా. ఒకే ఇమేజ్‌కు పరిమితం కాకుండా.. నాలోని విభిన్న వ్యక్తిత్వాలను, కోణాలను అన్వేషించాలనుకుంటున్నా. నన్ను కేవలం మంచి అమ్మాయిగా, అమాయకపూ అమ్మాయిగా, సరదా, చెడ్డ స్త్రీగా మాత్రమే చూడకూడదని కోరుకుంటున్నా. నటిగా నా వ్యక్తిత్వానికి, నిజ జీవితంలో నేను ఎలా ఉంటానో అనే దానికి చాలా తేడా ఉంది. నన్ను నేను నిరంతరం మెరుగుపరుచుకుంటూ ఎదుగుతూ ఉండే వ్యక్తిగా ప్రేక్షకులు గుర్తించాలని ఆశిస్తున్నా. అందుకే దర్శకులకు, రచయితలకు పూర్తిగా లొంగిపోతా. వారు రాసిన కథ నాకు నచ్చితే.. నమ్మకంగా అనిపిస్తే.. ఆ చిత్రానికి నన్ను పూర్తిగా అంకితం చేస్తాను"."భాషతో సంబంధం లేకుండా పనిచేస్తున్నందుకు సంతోషంగా ఉంది. కన్నడ, తెలుగు, తమిళ, హిందీ ఇలా ఏ పరిశ్రమను కూడా తేలికగా తీసుకోను. నన్ను నిజంగా అదృష్టవంతురాలిగా భావిస్తా. ఒక సినిమాని అంగీకరించినప్పుడు వందశాతం పని చేస్తా. తెలుగు చిత్రంలో పనిచేస్తున్నప్పుడు.. పూర్తిగా అక్కడే ఉంటా. తమిళ, హిందీ, కన్నడ విషయంలో కూడా అంతే. ఈ ప్రయాణంలో దర్శకులు, నిర్మాతల నుంచి ప్రతి విభాగం వరకు అద్భుతమైన బృందాలతో పనిచేయడం గొప్ప విషయం. వారి సహాయంతోనే నేను ముందుకు సాగుతున్నా". "నటిగా ఇప్పటి వరకు నా ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూస్తే సంతోషంగా ఉంది. కొన్ని అలవాట్లు, నమ్మకాల మధ్య పెరిగాను. నా ప్రదర్శనల ద్వారా, జీవితంలోని నా అనుభవాల ద్వారా చాలా నేర్చుకున్నా. అవన్నీ ఎలా ఉండాలనుకున్నానో అలాంటి మహిళగా నన్ను మార్చాయి. బాల్యం నుంచి ఆందోళన, అభద్రత లాంటి ఎన్నో అంతర్గత పోరాటాలను ఎదుర్కొన్నా. వాటిని అధిగమిస్తూ.. నెమ్మదిగా, స్థిరంగా పనిచేయడం వల్ల ఈరోజు నేను ఎవర్నినో చెప్పకోగలుగుతున్నా.



సల్మాన్‌ఖాన్ కథానాయకుడిగా అపూర్వ లఖియా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. శనివారం సల్మాన్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీజర్ విడుదలైంది. సల్మాన్ ఖాన్ ఇందులో ఇండియన్ ఆర్మీ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఆయన సరసన చిత్రాంగద సింగ్ కథానాయికగా నటిస్తోంది. హిమేష్ రేష్మియా సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



# 60వ పుట్టనరోజులో సల్మాన్ వేడుకలకు భార్యతో సహా వచ్చిన ధోనీ

బాలీవుడ్ 'భాయ్ జాన్' సల్మాన్ ఖాన్ శనివారం తన 60వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నాడు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ముంబై సమీపంలోని పన్వేల్ ఫామ్‌హౌస్‌లో డిసెంబర్ 26 రాత్రి నుంచే భారీ స్థాయిలో బర్త్‌డే సెలబ్రేషన్స్ ప్రారంభమయ్యాయి. ఈ వేడుకకు బాలీవుడ్, టాలీవుడ్‌తో పాటు క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు హాజరై సందడి చేశారు. సల్మాన్ బర్త్‌డే పార్టీలో టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తన భార్య సాక్షి ధోనితో లుక్‌లో మెరిసింది. సింగర్ మికా సింగ్ స్కూటీపై ఎంట్రీ ఇచ్చి అభిమానులను ఆశ్చర్యపరిచాడు. సల్మాన్ ఖాన్‌కు అత్యంత సన్నిహితుడైన మనీష్ పాల్‌తో పాటు, ఆయన మాజీ ప్రేయసి సంగీతా బిజ్లానీ కూడా పార్టీలో కనిపించడం విశేషంగా మారింది. నటుడు రణదీప్ హుడా తన నిండు గర్భిణి భార్య లిన్‌తో కలిసి హాజరయ్యాడు. సీనియర్ నటి టబు, నిర్మాత రమేష్ తౌరానీ, నిఖిల్ ద్వివేది, మహేష్ మంజ్రేకర్ తదితరులు కూడా పార్టీలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**